TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక




manchithanamjournalist.online

మంగళవారం, ఆగస్టు 11 2026 , సంపుటి : 03 సంచిక : 24 - పేజీలు - 8 వెల : 5 రూ/..

### కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ఫీచర్లను పట్టాదారు

## పాస్ పుస్తకాలకు ఇస్తున్నాం




**అమరావతి:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఏకైక అజెండా అని సీఎం చంద్రబాబు అన్నారు. సుపరిపాలనే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలిదిండిలో చంద్రబాబు పర్యటించారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు."ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ సూపర్ స్పీడ్‌లో పరుగెడుతోంది. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ అధికారులు గట్టిగా పని చేయాల్సిందే. పట్టాదార్ పాస్ పుస్తకంపై వేరే వాళ్ల ఫొటో వేసుకుంటే ఊరుకుంటామా? గత ప్రభుత్వ విధ్వంసం వల్ల అనేక సమస్యలు వచ్చాయి. భూసమస్యలపైనే ఎక్కువ ఆర్జీలు వచ్చాయి. ఎట్టి పరిస్థితుల్లో భూసమస్యలను పరిష్కరించాలని అనుకున్నాం.""సమస్యలు పరిష్కరిస్తేనే జనాలు జై కొడతారు. లేకపోతే చూశాం కదా 11కి పరిమితం చేశారు. బటన్ నొక్కడం, పరదాల చాటున రావడం, సభలు పెట్టి చెట్లు నరికేయటం గత పాలకులు చేశారు. కానీ మేం ప్రతీ నెలా ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే ఈ సమావేశాల ద్వారా ప్రజల్ని కలుస్తున్నాం. కరెన్సీ నోట్లకు ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టాదారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూయజమానులకు అందించాం. 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాల్సి ఉంది" అని చంద్రబాబు వివరించారు.పాస్ పుస్తకాన్ని ఎవరూ ట్యాంపర్ చేయకుండా : "7450 గ్రామాల్లో 32 లక్షల 22 వేల 346 పాస్‌పుస్తకాలు ఇచ్చాం. పాస్ పుస్తకాన్ని ఎవరూ ట్యాంపర్ చేయకుండా తయారుచేశాం. ఎవరైనా ట్యాంపర్ చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే తెలిసిపోతుంది.

### రష్యాపై ఉక్రెయిన్

## భారీ దాడి.

12 మంది మృతి.39 మందికి గాయాలు



**రష్యా:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రష్యాకు భారీ నష్టం జరిగింది. ఈ యుద్ధం మొదలైన తర్వాత ఒకేసారి అత్యధిక ప్రాణ నష్టం సంభవించింది. రష్యాపై తాజాగా ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడిలో ఏకంగా 12 మంది మరణించారు. మరో 39 మంది వరకు గాయపడ్డారు. సెంట్రల్ రష్యా, టాటార్‌స్తాన్ పరిధిలోని నినేకామ్స్క్ పట్టణంపై ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసింది. ఈ విషయాన్ని స్థానిక మీడియా సోమవారం వెల్లడించింది. నినేకామ్స్క్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దుకు దాదాపు 1,000 కిలోమీటర్లకుపైగా దూరంలో ఉంటుంది.

### మనుషులకు 'ఆధార్' లాగే..

## భూములకూ 'భూధార్'




**హనుమకొండ, ఆగస్టు 10:** జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణలో ముగిసిన

## సర్ ప్రక్రియ




**హైదరాబాద్:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగా ణలో 73,95,954 మంది ఓటర్లను తొలగిం చినట్లు సమాచా రం. ఇప్పటివరకు 2,64,30,4 94 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్త య్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు.కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

### నాగార్జునసాగర్‌లో

## వరుణయాగం

- పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు
- నాగార్జునసాగర్‌లో విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో వరుణయాగం
- పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు
- హాజరైన మంత్రులు, ముఖ్యనేతలు

**నాగార్జునసాగర్:** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో వరుణయాగం నిర్వహించింది. సాగర్‌లోని విజయ్ విహార్ ప్రాంగణంలో తెల్లవారుజామున 4 గంటలకు యాగ క్రతువు ప్రారంభం అయింది. యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు సూచించిన మేరకు 11 హోమ గుండాలతో 108 మంది రుత్వికులు ఈ క్రతువును నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ వైదిక క్రతువు వైభవోపేతంగా సాగింది. వరుణయాగం చివర్లో జరిగే పూర్ణాహుతితో యాగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.నదులు పరవళ్లు తొక్కాలని – రైతాంగం సుభిక్షంగా ఉండాలని : సాగర్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, చెరువులు నిండాలని, కృష్ణా, గోదావరి నదులు పరవళ్ళు తొక్కాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వరుణయాగం నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతాంగ ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని మంత్రి ఉత్తమ్ వివరించారు. ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటూనే, సంస్కృతి, అనుగ్రహాన్ని కూడా కోరుకుంటున్నామని మంత్రి చెప్పారు.పూర్ణాహుతి అనంతరం ముఖ్యమంత్రి నాగార్జున సాగర్ డ్యామ్‌ను పరిశీలించారు.



జలాశయంలో డెడ్ స్టోరేజ్‌కు చేరిన నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరుణయాగంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, దేవాదా య శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర , ముఖ్యనేతలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

### 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా

## దేశభక్తి చాటాలి



**హైదరాబాద్, ఆగస్టు 10:** 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. (సోమవారం) తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామ ని. పార్టీల కతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు. అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

### వర్షాల కోసం తెలంగాణ సర్కార్


## మహా వరుణ యాగం



**హైదరాబాద్ :**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కృష్ణానది తీరాన నాగార్జునసాగర్ లో మహా వరుణ యాగాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణా, గోదావరి నదులు జలకళతో పరవళ్లు తొక్కాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఈ యాగం నిర్వహిస్తోంది. వేకువ జామున నాలుగు గంటలకే మొదలైన మహా వరుణ యాగంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఆది పూజ నిర్వహించి యాగాన్ని ప్రారంభించారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితు ల ఆధ్వర్యంలో యాగ క్రతువు కొనసా గుతోంది. వేద పండితులు, 11 హోమ గుండాల్లో దేవతా ఆవాహనం చేసి వరుణ యాగాన్ని ప్రారంభి ంచారు. తొలుత వేద పండితులు, రిత్వికులు మంత్రోచ్ఛారణల మధ్య విశ్వక్సేనుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాగం నిర్విఘ్నంగా సాగాలని విఘ్నేశ్వరుడిని పూజించారు. యా గస్థలం, యజమానులు, పాల్గొనే ఋత్వికుల శుద్ధి చేసి పుణ్యాహ వాచనంతో యాగశాల ప్రవేశం చేశారు. పవిత్ర కృష్ణానది జలంతో కలశాలను ఏర్పాటు చేసి, వాటిలో దేవతా ఆవాహనం చేసి కలశ స్థాపన చేశారు.108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు.. యాగశాల అంతా ఆధ్యాత్మిక శోభతో నిర్విరామంగా కొనసాగు తోంది. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పిస్తూ వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

### ప్రధాని మోదీ ప్రతిష్ఠ నాశనమైంది- అమిత్ షా

## రాజీనామా చేయాల్సిందే



**ఢిల్లీ:**ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. స్టూడెంట్స్‌పై లాఠీఛార్జ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ నాశనమైందని ఆరోపించారు. దానిని తిరిగి పునర్నిర్మించలేరని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరే ఇతర అధికారులు గానీ వారి చర్యల పర్యవసానాల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఓ జాతీయ వార్తాపత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ గాంధీ ఈ మేరకు మోదీ సర్కార్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు."జులై 20న దేశవ్యాప్తంగా వేలాది మంది యువత తాము ఎన్నుకున్న నాయకుడి నుంచి జవాబుదారీతనాన్ని ఆశించారు. కాస్త ఆలస్యమైనా యువతకు ఆ జవాబుదారీతనం లభిస్తుంది. జులై 20న దేశ యువత విద్యా వ్యవస్థ, పేపర్ లీక్‌లపై జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ ఏకమయ్యారు. అన్ని కులాలు, వర్గాలు, ప్రాంతాలు, మతాలకు చెందిన విద్యార్థులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. న్యాయం కోసం డిమాండ్ చేసేంత ధైర్యం, తమ రాజ్యాంగ హక్కులను తెలుసుకునేంత వివేకం, పోరాడి గెలవగలమని నమ్మేంత నిబద్ధత విద్యార్థులకు ఉన్నాయి. నిరసనకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, నవ్వుతూ, చేతులు పట్టుకుని ఐక్యంగా నిలబడడాన్ని యావత్ దేశం ఆశ్చర్యంతో చూసింది. ఈ నిరసనలు భారతదేశపు గర్వించదగిన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాయి. ఈ సంప్రదాయమే దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టింది. "

# పూజిత ఎన్క్లేవ్ నూతన కార్యవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన సందర్భంగా

**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ డివిజన్‌లో ఉన్న పూజిత ఎన్క్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు విద్యాసాగర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారిని షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి, శాలువాతో సన్మానించారు. పూజిత ఎన్క్లేవ్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు విద్యాసాగర్‌తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని పలువురు నిర్వహించనున్న శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను శ్రీ కూన శ్రీశైలం గౌడ్‌కు అందజేసి, కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూజిత ఎన్క్లేవ్ మాజీ అధ్యక్షుడు శరత్, అమర్, బెనర్జీ, రాజు, నరేంద్ర,



వెంకట్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, శివారెడ్డి, శ్రీనివాసులు, రణధీర్, అరవింద్, యాదగిరి, ఏ.కె. రావు పాల్గొన్నారు.

# దేవాలయంలో షెడ్డు నిర్మాణానికి రూ. 1 లక్ష్య విరాళం


**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
ఉద్దెమర్రి శ్రీ విష్ణు శ్రీశివాలయ అక్కన్న మాదన్న దేవాలయంలో షెడ్డు నిర్మాణపనులు రూ. 1 లక్ష్య విరాళంగా చెర్లపల్లి ప్రాంతానికి చెందిన వీఆర్ ఇంజినీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ కుమారి రాము దంపతులు అందజేశారని సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ప్రకటనలో పేర్కొన్నారు. దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు కల్యాణమండప నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దీనికి అనుబంధంగా రెండు వేంకటేశ్వర స్వామి శివాలయం మధ్యలో యూ ఆకారంలో షెడ్ నిర్మాణం చేయడానికి చెర్లపల్లికి చెందిన వీఆర్ ఇంజినీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రూ. 1 లక్ష్య విలువైన పైపులు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.




# అంగరంగ వైభవంగా కృష్ణారెడ్డిపెట్ గ్రామ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు!

**-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు..**

**అమీన్పూర్ ఆగస్టు 10**
అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో కనులపండువగా జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇంటా పండుగ కళ ఉట్టిపడగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర వేడుకల్లో ముఖ్య అతిథులుగా యువ నాయకుడు దొంతి పెంటేష్ ముదిరాజ్, చీమలదారి కృష్ణ, గోపి, రాజశేఖర్, నీరుడు ఆనంద్ తదితరులు వికసించిన వదనాలతో, భక్తిభావంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరిక్షేమం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు మరియు అతిథుల మాటల్లో: ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మరియు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..."మా కృష్ణారెడ్డిపెట్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా ఎంతో అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మా ఆనవాయితీ. గ్రామ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఏకమై, అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం మా గ్రామం యొక్క ప్రత్యేకత. అమ్మవారి కృపతో మా గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా, పాడిపంటలతో, ఎలాంటి ఆపదలు లేకుండా ప్రశాంతంగా వర్ధిల్లుతుంది. ఈ పవిత్ర వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు అందరూ కలిసికట్టుగా పాల్గొని పండుగను విజయవంతం చేయడం ఎంతో సంతోషకరం." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు తలలపై బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు

**మంచితనం జర్నలిస్ట్ నాగార్జునసాగర్:**
తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద నిర్వహించిన వరుణ యాగానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ ముఖ్యమంత్రిని కలిసి అర్చకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ముఖ్యమంత్రికి అందించిన వినతిపత్రంలో ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పే స్కేల్ అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా ధూప దీప నైవేద్య అర్చకులు సేవలు అందిస్తున్నారని, అయితే గ్రామాల్లోని వర్గ విభేదాల కారణంగా పలువురు అర్చకులు అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొంటున్నారని సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్చకుల సమస్యలను పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసేందుకు సహకరించిన



అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అర్చక జేఏసీ కన్వీనర్ పరాంకుశం రవీంద్రాచార్యులులకు ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేగ్గళం సంతోష్ శాస్త్రి, కోశాధికారి గాండ్ల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. వెంకటద్రి స్వామి, ఫౌండర్ ట్రస్టీ సభ్యులు మునగలేటి రమేష్ శర్మ, ఓరుగంటి మాధవాచార్యులు, జంగం మహేష్, శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు, మరింగంటి భార్గవాచార్య లు, వి. శ్రీనివాసమూర్తి, కుమారస్వామి తదితరు లు పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ధూప దీప నైవేద్య అర్చక కుటుంబాల తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ, కమిషనర్ హనుమం తరావులకుసంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, ఆగస్టు 10:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ-అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం-ఆధారిత ఫ్రేమ్ వర్కులపై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, భారీ-స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్-అవేర్ రౌటింగ్, నెట్ వర్క్ పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ-ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్-లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్-ఫాగ్-క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్క్ జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తపరిచారు. డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# లిమామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా అర్వపల్లి అఖిల నాగ రమ్య

**- చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ.. ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి**

**- పిల్లలు పుట్టినప్పుడు కాదు వారు భవిష్యత్తులో అభివృద్ధిలోకి వచ్చినప్పుడే నిజమైన ఆనందం అని నిరూపించిన అర్వపల్లి నగేష్-శ్రీలక్ష్మి**

**మంచితనం జర్నలిస్ట్ ఖమ్మం :**
మామిళ్లగూడెం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్- ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్




స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య, తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది. "విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు" అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠ శాల--కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు. తల్లిదండ్రుల ఆనందంకూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం.. ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

# "రెండు రోజుల్లో మరమ్మతు" అన్న హామీ ఇచ్చి 2 నెలలు

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 10**
పసర గ్రామ పంచాయతీ పరిధిలోని మెద్దుల గూడెం 14వ వార్డ్ అంబేద్కర్ కాలనీ లో గత రెండు నెలలుగా త్రాగు నీటి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. సర్పంచ్ నిర్లక్ష్యంతో 40 కుటుంబాలు నిత్యం అవస్థలు పడుతున్నాయి. గతంలో వార్తాపత్రికలో కథనం రావడంతో బోరు ప్రెస్సింగ్ చేసి రెండు నెలలు నేటికీ గడుస్తున్నాయి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చిన సర్పంచ్, ఆ తర్వాత పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రోజుకు 10 నిమిషాలు మాత్రమే నీరు**

ఈ విషయమై అంబేద్కర్ కాలనీ వాసులు పేరాల వెంకటేష్, బరిగల ప్రశాంత్ మాట్లాడుతూ, "నల్లల ద్వారా రోజుకు 5 నుంచి 10 నిమిషాలు మాత్రమే త్రాగు నీరు వస్తోంది. అది కూడా సరిపోవడం లేదు. బట్టలు పిండుకోవాలంటే గుండ్ల వాగుకు వెళ్లాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో దాదాపు




40 కుటుంబాలు ఉంటున్నా కనీస త్రాగునీటి సదుపాయం కల్పించడం లేదని ఆరోపించారు.

**వార్డు సభ్యురాలి వివరణ**

14వ వార్డు సభ్యురాలిని చరవాణి ద్వారా వివరణ కోరగా, సర్పంచ్ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లాను ఎస్టిమేట్ వేసి పై అధికారులకు పంపించామని అన్నారు" ఆ క్రమంలో వెంకటేష్ శ్రీకాంత్ వార్డు మెంబర్ దృష్టికి మాకు ప్రతిరోజు మిషిన్ భగీరథ నీరు ఐదు నుంచి పది నిమిషాలు మాత్రమే వస్తున్నాయని అన్నారు వార్డు సభ్యురాలు త్రాగునీరు అందించేలాగా కృషి చేస్తానని ఆమె అన్నారుతక్షణం త్రాగు నీరు అందించాలి - గ్రామస్తుల డిమాండ్"ఎన్నికల ముందు ఇంటింటికి నీరు ఇస్తామన్నారు. ఇప్పుడు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వడం లేదు. వెంటనే బోరు మరమ్మతులు చేసి 40 కుటుంబాలకు తాగునీరు అందించాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకవర్గం ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి య పరిష్కరించాలని అంబేద్కర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

# పాపన్నపేటలో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశం

**- వివిధ మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం**

**పాపన్నపేట,ఆగస్టు,10, )**
రాష్ట్ర, జిల్లా బీజేపీ శాఖల ఆదేశాల మేరకు పాపన్నపేట మండలం కొత్తపల్లిలో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశాన్ని మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్ చేతుల మీదుగా బీజేపీ వివిధ మోర్చాల నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మన్నె సుమలత, ఓబీసీ మోర్చాకు వడ్ల బాగేష్, యువ మోర్చాకు కేరూరిపాతలోనాయకులు పిలుపునిచ్చారు. ఆగస్టు 12న పాపన్నపేటలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పాల్గొన్నారు.

TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
జర్నలిస్టు
MANCHITANAM JOURNALIST DAILY
మంగళవారం,
ఆగస్టు 11 2026


# స్వయం ఉపాధి అవకాశాల కల్పనతో యువతకు

## భవిష్యత్తుకు భద్రత పాకాల శ్రీహరిరావు



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా యువతకు భవిష్యత్తు భద్రత కల్పించవచ్చని, మన రాష్ట్రానికి ఇంత వరకు ముద్ర రుణాలు తక్కువగా మంజూరు చేసినందున, కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రంలోని బ్యాంకులకు అదనంగా 71 లక్షల ముద్రా రుణాల టార్గెట్ సాధించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు డిమాండ్ చేశారు.

**ఉద్యోగాల కోసం యువత తపన:** ఇటీవల ప్రకటించిన కేవలం 150 కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం డిగ్రీలు, పీజీలు చేసిన వేలాది మంది యువకులు తెల్లవారకముందే లైన్లలో నిల్చున్న తీరు రాష్ట్రంలో నిరుద్యోగ తీవ్రతను స్పష్టంగా చూపుతోందన్నారు.రాష్ట్రంలో అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాకపోయినా, స్వయం ఉపాధికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో 71 లక్షల ముద్రా రుణాలు తక్కువగా మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి జాతీయ సగటుకు సమానంగా ముద్రా రుణాల టార్గెట్ మన రాష్ట్రంలోని బ్యాంకులకు అదనంగా ఇప్పించాలని, దీని వల్ల చదువుకున్న యువత 10 లక్షల వరకు పూచీకత్తు లేకుండ తక్కువ వడ్డీకి రుణాలు పొంది మరో 10 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారు. ఈ రుణాల ద్వారా వీధి వ్యాపారులు, పండ్లు, కూరగాయలు అమ్మేవారు డైలీ, వీక్లీ ఫైనాన్సర్ల భారీ వడ్డీ బారి నుండి బయటపడే అవకాశం ఉంటుంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి కోరుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్‌కు

## రూ.50 లక్షల చెక్కు అందజేత




**జగిత్యాల :** రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం.డి. మాదర్ కు ఆర్టీసీ యాజమాన్యం అండగా నిలిచింది. యూబీఐ పథకం కింద ప్రమాద బీమా పరిహారంగా రూ.50 లక్షల చెక్కును అందజేశారు.కోరుట్ల డిపోకు చెందిన డ్రైవర్ ఎం.డి. మాదర్ గత అక్టోబర్ 9న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడి కాలు కోల్పోయారు.ఈ నేపథ్యంలో యూబీఐ పథకం కింద లభించిన ప్రమాద బీమా ప్రయోజనంలో భాగంగా ఆర్టీసీ యాజమాన్యం రూ.50 లక్షల చెక్కును అందజేసింది. ఈ మేరకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి , యూపీఐ బ్యాంక్ సీజీఎం ఎం రవీంద్రబాబు, డీజీఎం ఎన్ సత్యనారాయణ బాబ్జి , ఏజీఎం రంజన్ కుమార్ మిశ్రా ఆధ్వర్యంలో బాధిత డ్రైవర్ ఎం.డి. మాదర్‌కు రూ.50 లక్షల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన తనకు యూబీఐ పథకం ద్వారా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఆర్టీసీ యాజమాన్యానికి డ్రైవర్ ఎం.డి. మాదర్ , కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పి సోలోమన్, సిహెచ్ వెంకన్న, ఎం.రాజశేఖర్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు , కోరుట్ల డిపో మేనేజర్ ఎన్. మనోహర్ పాల్గొన్నారు.

# నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది

## సుదర్శన్ రెడ్డి పేరు పెడతాం కేటీఆర్



ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం : అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు.

లక్షకు పైగా మంది 12 గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారుఆయన ఎలాంటి వ్యక్తే తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో సీఐటీయూ

## నాయకుల అరెస్ట్



**నాగర్‌కర్నూల్:** కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ నాయకులు సోమవారం జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన సభ అనంతరం పోలీసులు సీఐటీయూ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ పెట్టుబడి దారులకు మేలు చేసే విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. ఎంతోమంది పోరాట త్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టుపెట్టే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని , 29 పాత చట్టాలను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుభాష్, ఐకెపీ వీవోఏల సంఘం రాష్ట్ర కోశాధికారి సుమలత , మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు పసియోద్దీన్ , జిల్లా అధ్యక్షురాలు సునీత, ఆశ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ గ్రామప ంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు లు బత్తుల వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

## నాటి జ్ఞాపకాలను పంచుకున్న స్నేహితులు




**ధరూర్(జోగులాంబగద్వాల):** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉల్లాసం గా,ఉత్సాహంగా కొనసాగింది. 1993- 94 పదో తరగతికి చెందిన విద్యార్థులంతా కలసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.32 ఏళ్ల అనంతరం తిరిగి అదే పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటుచేసుకుని తమ వ్యక్తి గత, కుటుంబ,ఆరోగ్య వివరాలను ఒకరి నొకరు సంతోషంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను సన్మానించుకుని గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు , ఉపాధ్యాయులు విజయ్ బాబు.

వెంకటరాములు , శ్రీనివాసరావు , లక్ష్మిరెడ్డి గురురాజా రావు ,శ్రీనివాస్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నరేష్, పూర్వ విద్యార్ధిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి 8వ తరగతి విద్యార్థిని

# మృతి పరారీలో వైద్యుడు



**ఖమ్మంజిల్లా:** కొణిజర్ల మండలం బస్వాపురంలో విషాదం చోటు చేసుకుంది. వైద్యం వికటించి 8వ తరగతి విద్యార్థిని మృతి చెందింది. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జలుబు, జ్వరంతో అస్వస్థతకు గురికా వట ంతో బాలిక తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆర్ ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. ఆర్ఎంపీ ఇంజెక్షన్ ఇచ్చిన అనంతరం బాలికకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో.. వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలి ంచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అక్కడ వైద్యులు ఈసీజీ నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు బాలిక తండ్రి ఆర్ఎంపీ వైద్యుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆర్ఎంపీ వైద్యుడు పరారీలో ఉన్నట్లు సమాచారం.

# సెప్టెంబర్ 17 నుంచి తెలంగాణ

## ఉద్యమకారుల ఓదార్పు యాత్ర



**హనుమకొండచౌరస్తా:** తెలంగాణ ఉద్యమకారుల ఓదార్పు యాత్ర సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ల రవికుమార్ తెలిపారు. హనుమకొండ కాకతీయ కాలనీలోని ఆయన నివాసంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు వోడపెల్లి శ్యాం కృష్ణ అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అడ్‌హక్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. వాస్తవానికి ఈ యాత్ర ఆగస్టు 15 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. సభ్యుల సలహాలు, సూచనల మేరకు ఈ యాత్రను సెప్టెంబర్ 17 నుంచి చేపట్టనున్నామని ఆయన తెలిపారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజు, రజాకార్ల హత్యాకాండ నుంచి విముక్తి పొందినరోజు, నిజాం నవాబుల పరిపాలన అంతమైన రోజు గుర్తుగా సెప్టెంబర్ 17ను తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలోని నాటి హైదరాబాద్ ప్రాంత ప్రజలు స్వేచ్ఛా దినంగా జరుపుకొంటున్నారని ఆయన చెప్పారు.

ఈ చారిత్రక రోజు నుంచే తెలంగాణ ఉద్యమకారుల ఓదార్పు యాత్రను వరంగల్‌లో 1969లో కాసు బ్రహ్మానందరెడ్డి ఉద్యమకారులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపించాడు. నాటి ఘటనలో తూటాలకు బలైన ఉద్యమకారుల స్మృత్యర్థం ఏర్పాటు చేసిన చిహ్నం సాక్షిగా ఈ యాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమ విజయం కోసం 20 మందిని ఇన్‌చార్జిలు గా, జిల్లాల వారీగా 10 మంది ఇన్‌చార్జిలను నియమించడానికి సమావేశం తీర్మానించింది. సమావేశంలో కమిటీ సభ్యులు చాంద్ పాషా, ఎర్ర మనోహర్, అంజద్, రాంకుమార్, రాజమౌళి, స్వర్ణలత, పద్మ, ప్రభాకర్, నూతన్ ప్రసాద్, ఇమ్రాన్, తొలిదశ ఉద్యమకారుల హనుమకొండ కమిటీ కన్వీనర్ రామబ్రహ్మాచారి, రాయబారపు సుదర్శన్, న్యాయవాదులు అనుముల రమేశ్, రామగిరి ప్రభాకర్ పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలను నిరసిస్తూ తాండూర్‌లో

## సీఐటీయూ ర్యాలీ రాస్తారోకో




**తాండూర్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, వ్యవసాయ విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం తాండూర్‌లో జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించి ఐబీ కూడలి వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు.

అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్లను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మికుల పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యానికి హక్కు కల్పించడానికి యత్నిస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని గత విధానంలోనే కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాండూర్ మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, నాయకులు బొల్లం రాజేశం,జైనేని రాజయ్య, అంగన్‌వాడీ టీచర్లు లీలారాణి, సత్యవతి, కే విజయలక్ష్మి, ఎం విజయలక్ష్మి, శారద, లక్ష్మి, మగ్దూం, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన, వ్యవసాయ , సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన

## బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్న పోలీసులు



**వరంగల్‌జిల్లా:** తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రాహావిష్కరణలో ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. వరంగల్ జిల్లా నర్సంపేటలో విగ్రహాన్ని ఏర్పాటుగా చేయగా అక్కడకు చేరుకున్న పోలీసులు విగ్రహ ఏర్పాటును అడ్డుకున్నారు. ప్రైవేట్ భూమిలో విగ్రహం ఏర్పాటు చేసుకుంటే మీకేంటని బీఆంఎస్ నాయకులు ప్రతిఘటించారు.

లీగల్‌గా వెళ్తామంటూ పోలీసులను హెచ్చరించడంతో దీంతో పోలీసులు వెనక్కి తగ్గారు.

# సింగపూర్‌లో వైభవంగా బోనాలు



**సింగపూర్:** ‘తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో ఆగస్టు 9 సాయంత్రం బోనాల జాతరను కనులపండువుగా నిర్వహించారు. ఈ వేడుకలను స్థానిక ‘సుంగే కేడుట్’లోని శ్రీ అరసకేసరి శివాలయంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పోతరాజులు, పులి వేషాలు, తొట్టెలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే కాకుండా.. తెలుగు వారందరు సుమారు 850 నుంచి 900 మంది వరకు ఈ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. బోనాల ఊరేగింపులో అమ్మవారి, బోనాలకు సంబంధించిన పాటలకు చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆడిపాడారు. తెలంగాణ మహిళలు భక్తి శ్రద్ధలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించారు. ప్రజలందరికి మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలని టీసీఎస్ఎస్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ సంప్రదాయంలో ప్రధాన భూమిక పోషించే బోనాల పండుగను తెలుగు వారందరు జరుపుకోవడం సంతోషంగా ఉందని టీసీఎస్ఎస్ సభ్యులు అన్నారు.బోనాల జాతరలో పోతరాజు, పులివేషాలతో జాతరకు కళ తెచ్చిన నేరెళ్ల శ్రీనాథ్, గౌడ సాయి కుమార్, అయిట్ల లక్ష్మణ్, లక్ష్మీపతి, అరవింద్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఏడాది బోనం సమర్పించిన వారిలో శశిధర్ రెడ్డి, రమేష్ గడప, అలేఖ్య దార, అలేఖ్య తడిసిన, దీపా రెడ్డి మండల, బోయిని స్వరూప, శ్వేత కుంభం, బర్ల అరుణ్‌కుమార్, బైలపూడి గౌరీ వరలక్ష్మి, మోతె శ్రీనివాస రెడ్డి, బొందుగుల ఉమారాణి, అన్ను సుజాత ఉన్నారు. బోనం సమర్పించిన భక్తులకు తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) బహుమతులు అందజేశారు. వీరితో పాటు గడప రమేశ్, బసిక ప్రశాంత్ కుమార్ అమ్మవారి కోసం తీసుకొచ్చారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# టీటీడీ జేఈవోగా గోపీనాథ్ బాధ్యతలు స్వీకరణ



**తిరుమల :** టీటీడీ నూతన జేఈవో వైద్యం మరియు విద్య గా ప్రభల గోపీనాథ్ సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**టీటీడీకి ట్రక్ విరాళం**

తిరుపతికి చెందిన వేంకటేశ్వర మోటార్స్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ లోకనాథ రెడ్డి సోమవారం రూ.15.24 లక్షలు విలువైన ఎస్.ఎం.ఎల్.మహీంద్ర ట్రక్ ను విరాళంగాఅందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు వాహన తాళాలను అందజేశారు.

# డీఎస్పీ నియమకాల్లో అవినీతిపై వైసీపీ ర్యాలీలు

## పులివెందులలో పోలీసుల లాఠీఛార్జ్



**అమరావతి :** ఏపీలో నిర్వహించిన డీఎస్సీ 2025 నియమకాల్లో అవినీతి జరిగిందంటూ వైసీపీ నాయకులు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ లతో నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. ఇందులో భాగంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నియోజకవర్గం పులివెందులలో వైసీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన నాయకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి , గన్నవరంలో వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. చీపురుపల్లిలో వైసీపీ నాయకుడు. మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణను పోలీసులు అడ్డుకోవడాన్ని బొత్స మండిపడ్డారు. తాడిపత్రిలో చేపట్టిన ర్యాలీకి బయలుదేరిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు.

ఆయన రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు.

# టీటీడీకి రూ 15 24 లక్షల విలువ గల ట్రక్ విరాళం



**తిరుమల :** తిరుపతికి చెందిన వేంకటేశ్వర మోటార్స్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ లోకనాథ రెడ్డి సోమవారం రూ.15.24 లక్షలు విలువైన ఎస్.ఎం.ఎల్.మహీంద్ర ట్రక్ ను విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు వాహన తాళాలను అందజేశారు.

**కొనసాగుతున్న భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం 87,179 మంది భక్తులు దర్శించుకోగా 34,256 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి 4.59 కోట్ల రూపా యల ఆదాయం వచ్చిందన్నారు. 4.03 లక్షల లడ్డూలను విక్రయించామని, 3,11 లక్షల మందికి అన్నప్రసాదం అందజేశామని టీటీడీ అధికారులు వివరించారు.

# పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ క్లారిటీ


## రాజ్యసభ వేదికగా వివరాలు వెల్లడి




**న్యూఢిల్లీ:** పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన సవరించిన అంచనా వ్యయం రూ.30,436.95 కోట్లని కేంద్ర జలశక్తి శాఖ వెల్లడించింది. తొలి దశలో 41.15 మీటర్ల వరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపింది. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,620.53 కోట్ల నిధులు విడుదల చేసిందని పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.5,512.40 కోట్లు కేటాయించినట్లు వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై రాజ్యసభలో బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.ఈ సందర్భంగా స్పిల్‌వే నిర్మాణంలో ఇప్పటివరకు 96.87 శాతం మట్టి పనులు పూర్తయ్యాయని కేంద్ర జలశక్తి శాఖ తెలిపింది. కాంక్రీట్ పనులు 98.84 శాతం, స్టీల్ పనులు 92.9 శాతం మేర పూర్తయ్యాయని వెల్లడించింది. అలాగే ఎర్త్-కమ్-రాక్‌ఫిల్ డ్యామ్‌కు సంబంధించి కాంక్రీట్ పనులు 81.99 శాతం పూర్తయ్యాయని పేర్కొంది. ప్రధాన కాలువల తవ్వకం పనులు 98.96 శాతం పూర్తయ్యాయని వివరించింది. ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. పోలవరం తొలి దశలో నిర్వాసిత కుటుంబాల పునరావాసం, పునరావాస ప్యాకేజీల అమలుపైనా కేంద్రం వివరాలు వెల్లడించింది. ఇప్పటివరకు 17,892 నిర్వాసిత కుటుంబాలను తరలించినట్లు తెలిపింది.ఆర్‌అండ్‌ఆర్ పరిహారం కింద రూ.1,373.01 కోట్లు పంపిణీ చేసినట్లు కేంద్రం పేర్కొంది. పునరావాసం, పునరావాస పనులకు అదనంగా రూ.1,581.08 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు తొలి దశను మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రం తెలిపింది. అవసరమైతే మరో ఏడాది గడువు పొడిగించే వెసులుబాటు కూడా ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు నిర్వాసితుల పునరావాసం, పునరావాస పనులను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని రాజ్యసభకు ఇచ్చిన సమాధానంలో కేంద్ర జలశక్తి శాఖ పేర్కొంది.

# ఈ జీవోకు ఫార్చ్యూన్ ఇండియా కథనానికి

## సంబంధం లేదు ఏపీ ప్రభుత్వం క్లారిటీ




**అమరావతి:** ఫార్చ్యూన్ ఇండియా పత్రికలో మంత్రి నారా లోకేశ్‌పై వ్యాసం కోసం కోటి రూపాయలకుపైగా ప్రభుత్వ ధనం ఖర్చు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేశ్‌పై తప్పుడు ప్రచారాన్ని ఖండించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జీవోకు, ఫార్చ్యూన్ ఇండియా కథనానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. 18-1-2025న జారీ చేసిన జీవో.. ప్రపంచ ఆర్థిక సదస్సు-2025)లో ఏపీ పెట్టుబడి అవకాశాల ప్రచారం కోసం ఇచ్చిందని.. ఓ ఆంగ్ల ఛానల్‌కు చెల్లింపులు చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలే ఆ జీఓలో ఉన్నాయని ఏపీ సర్కార్ వెల్లడించింది.ఫార్చ్యూన్ ఇండియా, జచీదీజ౨ఎ రెండు వేర్వేరు సంస్థలని.. రెండింటికీ ఎలాంటి సంబంధం లేదని సర్కార్ వివరణ ఇచ్చింది. జీవోను వక్రీకరించి మంత్రి నారా లోకేశ్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. ప్రజలకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించడం నేరమని హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేసింది. తప్పుడు పోస్టులను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ ప్రభుత్వం స్పష్టీకరించింది.

# మిగిలిపోయిన అర్హులకూ నేతన్నల సేవలో

## పథకం కింద ఆర్థిక సాయం మంత్రి సవిత



**అమరావతి:** సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేతన్నల సేవలో పథకానికి ఇటీవలే శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర సచివా లయంలో నేతన్నల సేవలో పథకంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకా మిగిలిపోయిన అర్హులను గుర్తించి అందరికీ రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున్న ఆర్థిక సాయం అందించామన్నారు. ఇంకా మిగిలిన అర్హులైన నేతన్నలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. 13,678 మంది నేతన్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని.. వారిలో అర్హులను గుర్తించి నేతన్నల నేస్తం పథకం వర్తింపజేస్తామని వెల్లడించారు.వారం రోజుల్లో మిగిలిపోయిన అర్హులకు కూడా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి అన్నారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 62,541 మందికి నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సమీక్షలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో పోక్సో కేసు

## ఇద్దరు నిందితుల అరెస్ట్



**కృష్ణాజిల్లా:** జిల్లాలోని పెడనలో గురుకుల బాలికలపై అత్యాచారం ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈనెల 6న పెడన మండలం బల్లిపర్రు గురుకుల పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినిలు అదృశ్యమయ్యారని తెలిపారు.మచిలీపట్నం రుద్రవరంలోని టిడ్కో హౌసెస్ వద్ద బాలికలపై అత్యాచారం జరిగిందని ఎస్పీ అన్నారు. బాలికలపై ఇద్దరు ఆటోడ్రైవర్లు అత్యాచారం చేశారని చెప్పారు. నిందితులను శారదానగర్‌కు చెందిన మద్దాల శ్యామ్ కిరణ్ (20), కొక్కిలిగడ్డ సిద్ధు(20)గా గుర్తించామన్నారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. 40 రోజుల్లో కేసు విచారణ పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

# ఏపీలో కీలక అధికారుల బదిలీలపై

## నిషేధం పొడిగింపు




**అమరావతి:** ఏపీలో కీలక అధికారుల బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కీలక ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగులపై నిషేధాన్ని అక్టోబర్ 3 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కీలక అధికారుల బదిలీలకు బ్రేక్ పడనుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు జులై 1, 2026 అర్హత తేదీగా నిర్ణయించారు. ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం(ఈసీ) సవరించింది.దీని ప్రకారం, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 28 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ సవరించిన షెడ్యూల్ నేపథ్యంలో బదిలీల నిషేధాన్ని ఏపీ ప్రభుత్వం పొడిగించింది.


ఈ నిర్ణయం ప్రకారం ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన కీలక అధి కారులు అక్టోబర్ 3 వరకు అదే స్థానాల్లో కొనసాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పేరుతో 1545 జారీ అయ్యింది.

# వైసీపీ నేత చింతాడ రవికుమార్‌కు బిగుస్తోన్న ఉచ్చు



**శ్రీకాకుళం:** మహిళా ఎస్ఐపై అసభ్యకర ప్రవర్తన కేసులో వైసీపీ నేత చింతాడ రవి కుమార్ ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. ఘటన జరిగిన తొమ్మిది రోజుల తర్వాత రవి కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల శ్రీకాకుళంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా ఓ మహిళా ఎస్ఐ పట్ల రవి కుమార్ అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడి చేశారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో అరెస్ట్ భయంతో వైసీపీ నేత పరారయ్యారు. దాదాపు 9 రోజుల్లో ఎనిమిది ప్రాంతాలకు వెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. 24 సిమ్ కార్డులు, 21 మొబైల్ ఫోన్లు ఉపయో గించి నట్లు పోలీసులు చెబుతున్నారు.విజయనగరం, బెంగళూరు, విజయవాడ, ఒడిస్సా, అరకు ప్రాంతాల్లో మకాం వేశారు. అరకు నుంచి శ్రీకాకుళంవైపు కారులో వస్తుండగా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద రవిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా ఎందుకు పరారయ్యారని పోలీసులు ప్రశ్నించగా.. తాను ఇంట్లోనే ఉన్నానంటూ వైసీపీ నేత సమాధానం ఇచ్చారు. అయితే పారిపోయి నట్లు పోలీ సులు.. వీడియోలు, సాక్ష్యాలు చూపిం చడంతో రవికుమార్ మౌనంగా ఉండిపో యినట్లు సమాచారం.

# ఏపీలో ఎస్పీల బదిలీ పోస్టింగ్




**అమరావతి:** ఏపీలో ఎస్పీల బదిలీ, పోస్టింగ్‌లను చేస్తూ ఆంధ్రప్రదేశ్ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. విజయకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ఎన్.వి. రామాంజనేయులను తక్షణమే బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని పేర్కొ న్నారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఎన్.వి. రామాంజనేయులు ఉన్నారు. ఆయనను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో నియమించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టు లో రామాంజనేయులుకు పోస్టింగ్ ఇచ్చారు. రామాంజనేయులను విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ శాఖలో ఎస్పీగా నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు.

ఈ మేరకు ఏపీ హోం శాఖ ఆధ్వర్యంలో జీవో ఆర్టీ నంబర్- 994 ద్వారా జి. విజయకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# లండన్‌లో మంత్రి నారాయణ బృందం అమరావతి ఐకానిక్ భవనాలపై కీలక చర్చలు




**లండన్/అమరావతి:** లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది. అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై చర్చించేందుకు మంత్రి.. లండన్ వెళ్లారు. అధికారిక పర్యటన కోసం నిన్న(ఆదివారం) రాత్రి మంత్రి, అధికారులు లండన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్ల వెలుపలి డిజైన్లపె ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో చర్చించనున్నారు. ఐకానిక్ భవనాల డిజైన్లు అందించిన నార్మన్ అండ్ ఫోస్టర్స్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, బ్యూరో హాపోల్డ్ కన్సల్టెన్సీ, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో జరిగే సమావేశంలో నారాయణ పాల్గొననున్నారు.అసెంబ్లీపై భాగంలో నిర్మించే ఎత్తైన టవర్ డిజైన్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. అమరావతి రాజధానిని అసెంబ్లీ భవనం పైన నిర్మించే టవర్‌ద్వారా వీక్షించేలా టూరిస్ట్ ప్రాంతంగా ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇప్పటికే నిర్మాణాలు జరుగుతున్న తీరుతో పాటు భవిష్యత్తులో ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రక్రియపై ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి చర్చించనున్నారు. నారాయణ వెంట సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు లండన్ వెళ్లారు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

## ఉమర్ ఖలీద్ పుస్తకంపై చర్చకు జేఎన్‌యూఎస్‌యూ పట్టు

### అనుమతి లేకున్నా చర్చిస్తామన్న నేతలు



ఉపా చట్టం కింద అరెస్టై జైల్లో ఉన్న ఉమర్ ఖలీద్ రచించిన పుస్తకంపై చర్చ అంశం వివాదాస్పదంగా మారింది. ఉమర్ ఖలీద్ రచించిన ఫ్రాక్చర్డ్ కమ్యూనిటీస్ పుస్తకంపై ఆగస్టు 10, సోమవారం రోజు జేఎన్‌యూలో చర్చ జరపాలని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (జేఎన్‌యూఎస్‌యూ) నిర్ణయించింది. ఇందుకోసం అక్కడి ఎస్ఎస్ఎస్-1 ఆడిటోరియంను బుక్ చేసుకున్నారు. కానీ, దీనికి జేఎన్‌యూ అధికారులు అనుమతి నిరాకరించారు. ఇక్కడ చర్చ జరపడానికి వీల్లేదని సూచించారు.అయితే, అధికారుల అనుమతి లేకున్నా తాము చర్చ జరిపి తీరుతామని జేఎన్‌యూఎస్‌యూ నేతలు అంటున్నారు. ఆదివాసీ దివాస్ (ట్రైబల్ డే) సందర్భంగా ఈ పుస్తకంపై చర్చ జరుపుతామని వారు స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయత్రం 6.00 గంటల వరకు ఈ కార్యక్రమం జరగాల్సి ఉంది. అటు యూనివర్సిటీ అధికారులు చర్చ కు అనుమతి నిరాకరించడం.. జేఎన్ యూఎస్‌యూ విద్యార్థి సంఘం నేతలు కచ్చితంగా చర్చ జరుపుతామని ప్రకటించ డంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సరైన వివరాలు ఇవ్వకపోవడం వల్లే ఈవెం ట్‌కు అనుమతి నిరాకరించామని యూనివ ర్సిటీ అధికారులు అంటున్నారు. యూనివ ర్సిటీ లోని వేదికలు, ప్రాంగణాలలో ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా అనుమతి తప్ప నిసరి అని అధికారులు అంటున్నారు.ఏ కార్యక్రమం నిర్వహించాలనుకున్నా సరైన వివరాలు సమర్పించాలని, పారదర్శకత ఉండాలని అధికారులు తెలిపారు. ఇక, అధికారులు ఆడిటోరియంలో చర్చకు అను మతి నిరాకరించినప్పటికీ తమ చర్చ కొన సాగితీరుతుందని జేఎన్‌యూఎస్‌యూ నేతలు స్పష్టం చేశారు. ఒక హాల్‌లోకి అనుమ తించ నంత మాత్రాన విద్యార్థుల సంభాషణ, ప్రశ్నించడం, చర్చించే హక్కును అడ్డుకోలేరని విద్యా ర్థి నేతలు అన్నారు. చదువుకునేందుకు, ప్రశ్నించేందుకు విద్యార్థులు భారీ ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అయితే, ఈ చర్చ సాగుతుందా..లేదా అనే ఉత్కంఠ నెలకొంది.

## ఆగస్టు 15న ఎర్రకోటపై

### వందేమాతరం గేయం ఆలాపన



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని ఎర్రకోటపై వందేమాతరం ప్రతిధ్వనించనున్నది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాల వేళ.. మొట్టమొదటి సారి వందేమాతర గేయాన్ని ఎర్రకోటపై ఆలపించనున్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగే సంబరాల్లో ఆ గేయాన్ని పాడనున్నారు. రక్షణ శాఖ కార్యదర్శి ఆర్‌కే సింగ్ దీనికి సంబంధించిన ప్రకటన చేశారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా కూడా ఈ ప్రత్యేక గీతాలాపన చేపట్టనున్నారు. ప్రధాని మోదీ ఆ రోజు ఎర్రకోటకు చేరుకోగానే.. జాతీయ గేయాన్ని ఆలపిస్తారు. ఆ తర్వాత ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఆ తర్వాత దేశాన్ని ఉద్దేశించిన మోదీ ప్రసంగిస్తారు. ఈసారి యువశక్తి ఫోకస్‌తో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను నిర్వహించనున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలన్న లక్ష్యంతో సాగే ఉద్యమంలో భారత యువ జనాభా ఆ దిశగా తన సహకారాన్ని అందించనున్నది.ఇటీవలే పార్లమెంట్‌లో వందేమాతరం గేయంకు సంబంధించిన బిల్లును పాస్ చేశారు. ఆ చట్టం ప్రకారం.

వందేమాతరం గేయాన్ని అవమా నిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొన్నిసార్లు జరిమానా కూడా విధిస్తారు. వందేమాతరం పాడేటప్పుడు ఉద్దేశపూర్వకం గా ఆటంకం కలిగించినా, అడ్డుకున్నా కూడా శిక్షార్హులే. వందేమాతరం రాసి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ బిల్లును, ఆ గేయానికి గౌరవ సూచకంగా ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో వందేమాతరం గేయాన్ని రచించారు.

తర్వాత తన ఆనంద్‌మఠ్ నవ లలో ఆ గేయాన్ని చేర్చారు.

## తెగిన యువకుడి కుడి చేయి

### సర్జరీ ద్వారా తిరిగి అతికించిన డాక్టర్లు



**లక్నో:** ఒక యువకుడి కుడి చేయి యంత్రంలో ఇరుక్కుపోవడంతో మణికట్టు వరకు తెగిపోయింది. అయితే తెగిన చేతితో సహా అతడ్ని వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు ఏడు గంటలకుపైగా సర్జరీ నిర్వహించారు. తెగిన చేతిని విజయవంతంగా పూర్తిగా అతికించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హాపూర్‌కు చెందిన 18 ఏళ్ల యువకుడు, ఘజియాబాద్‌లోని ఒక నిర్మాణ సంస్థలో పనిచేస్తున్నాడు. జూలై 21న నిర్మాణ స్థలం వద్ద యంత్రంలో అతడి కుడి చేయి ఇరుక్కున్నది. అది నుజ్జునుజ్జుకావడంతో పాటు మణికట్టు వరకు తెగిపోయింది.కాగా, తెగిన చేతితో పాటు ఆ యువకుడిని వెంటనే ఘజియాబాద్‌లోని యశోద మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో అత్యవసర విభాగంలో అడ్మిట్ చేసి చికిత్స అందించారు. ప్లాస్టిక్, పునర్నిర్మాణ సర్జన్ డాక్టర్ శోభిత్ శర్మ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బ్రజేష్ కౌష్లే నేతృత్వంలోని బృందం ఆ యువకుడికి అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. తెగిన కుడి చేయి యంత్రంలో తీవ్రంగా నలిగిపోవడంతో ఆపరేషన్ కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో వైద్యులు ఏడు గంటలకుపైగా శ్రమించి సర్జరీ చేశారు.మరోవైపు మొదట విరిగిన మణికట్టు ఎముకను డాక్టర్లు స్థిరీకరించారు. మైక్రోసర్జికల్ పద్ధతుల ద్వారా ధమనులు, సిరలను తిరిగి కలిపారు. ఆ తర్వాత దెబ్బతిన్న నరాలు, మృదు కణజాలన్ని సరిచేశారు. రోగి అప్పటికే కొంత రక్తాన్ని కోల్పోవడంతో రక్తాన్ని కూడా ఎక్కించారు. తిరిగి అతికించిన చేతికి రక్త ప్రసరణను కూడా వైద్యులు పునరుద్ధరించారు.

కాగా, సంక్లిష్ట శస్త్రచికిత్స తర్వాత ఆ యువకుడు కోలుకున్నాడని, ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యాడని వైద్యులు తెలిపారు. అయితే పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. వేళ్లలో కదలిక, స్పర్శ క్రమంగా తిరిగి వస్తాయని అన్నారు. చేతిలో బలం, పట్టు తిరిగి పొందడానికి ఫిజియోథెరపీ వంటివి అవసరమని వివరించారు. తెగిన చేతిని, అతడిని సకాలంలో సరైన వైద్య సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి తీసుకురావడం వల్లనే సర్జరీ ద్వారా తిరిగి అతికించడం సాధ్యమైందని డాక్టర్లు వెల్లడించారు.

## స్థానికులు చెప్పినా వినని డ్రైవర్ కాలువలో

### కొట్టుకుపోయిన వ్యాన్ 9 మంది మృతి



**మధ్యప్రదేశ్:** ఒక వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం ఏకంగా 9 మంది ప్రయాణికుల ప్రాణాలు తీసింది. 11 మంది ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్ కాలువలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 9 మంది మరణించగా, ఇద్దరు సురక్షితంగా బయట పడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలోని సారంగపూర్ పట్టణ పరిధిలో సోమ వారం ఉదయం 9.00 గంటలకు జరిగింది. మధ్యప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అనేక చోట్ల నదులు, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. సారంగపూర్ పట్టణ పరిధిలోని పడానా బైపాస్ మార్గంలో ఒక కాలువ ఉంది. భారీ వర్షాల కారణంగా ఈ కాలువ సోమవారం ఉప్పొంగింది.

దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. కాలువకు రెండు వైపులా స్థానికులు, కొందరు అధికారులు కూడా ఉండి పరిస్తితిని పర్యవేక్షించారు. ఇదే సమయంలో ఒక వ్యాన్ ఈ మార్గంలో వచ్చి కాలువ దాటేందుకు ప్రయత్నించింది. దీంతో అక్కడ ఉన్న స్థానికులు అది సాధ్యం కాదని వ్యాన్ డ్రైవర్‌కు చెప్పారు. కాలువలో నీరు ఉప్పొంగుతోందని, వ్యాన్‌తో వెళ్తే ప్రమాదం అని, కొట్టుకుపోయే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు. అప్పటికే ఆ వ్యాన్‌లో 11 మంది ప్రయాణికులున్నారు. కానీ, ఆ వ్యాన్ డ్రైవర్ వారి మాటల్ని వినిపించుకోలేదు. ఎంత ఉప్పొంగినా కాలువ దాటగలననే మూర్ఖత్వంతో వ్యాన్‌ను కాలువలోంచి పోనిచ్చాడు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత భారీగా వస్తున్న నీటి వేగానికి ఆ వ్యాన్ కాలువలో కొట్టుకుపోయింది. స్థానికులు చూస్తుండగానే, క్షణాల్లో వ్యాన్ నీటిలో పడి కొట్టుకుపోసాగింది. ఈ క్రమంలో అందులోని ఇద్దరు ఎలాగోలా బయటపడి, తమనుతాము రక్షించుకున్నారు.ంటనే గమనించిన స్థానికులు కూడా ఈ ఇద్దరితోపాటు మిగతావారిని రక్షించే ప్రయత్నం చేశారు. తమ ప్రాణాలకు తెగించి స్థానికులు.. తాళ్లతో వారిని గాలించే ప్రయత్నం చేశారు. ఇద్దరిని ఒడ్డుకు చేర్చగలిగారు. అప్పటికే వ్యాన్ చాలాదూరం కొట్టుకుపోయింది. వ్యాన్‌లోని 9 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ బృందాలు, స్థానికుల సహాయంతో తొమ్మిది మంది మృతదేహాల్ని వెలికితీశారు. వ్యాన్‌ను కూడా బయటకు తీసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సారంగపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ మాట వినిపించుకోని డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

## అయోధ్య ట్రస్టు సీఈవో పోస్టుకు ఇంటర్వ్యూ

### 18 మంది పేర్లు షార్ట్‌లిస్ట్



**న్యూఢిల్లీ:** అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టు కోసం 18 మందిని ఇంటర్వ్యూ కోసం షార్ట్‌లిస్టు చేశారు. రామాలయం ఈసీవో పోస్టు కోసం సుమారు 5300 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. స్క్రీనింగ్ కమిటీ సుమారు 18 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ కోసం షార్ట్‌లిస్టు చేసింది. అయితే అడ్మినిస్ట్రేటివ్ అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వనున్నారు. షార్టలిస్టు అయిన అభ్యర్థులను మంగళవారం, బుధవారం .. ఆలయ పరిసరాల్లోనే ఇంటర్వ్యూ చేయనున్నారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ ప్రమోద్ కోహ్లీ, లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, సైంటిస్ట్ సురేశ్ హవారే, షిరిడి సాయిబాబా ట్రస్టు మాజీ చైర్మెన్ ఇంటర్వ్యూ ప్యానెల్‌లో ఉంటారు. రామాలయ అడ్మినిస్ట్రేషన్, మేనేజ్మెంట్ వ్యవహారాల బాధ్యతలన్నీ సీఈవో చూసుకుం టారు. ఎంపికయ్యే అభ్యర్థి హిందూ మతస్థుడై ఉండాలి. హిందూ సంప్రదాయాన్ని, మార్గదర్శకాలను పాటించాలి.సీఈవో అభ్యర్థి సంపూర్ణ శాఖాహారి అయి ఉండాలి. మద్యం కూడా సేవించరాదు. సీఈవో అభ్యర్థి వయసు 50 నుంచి 70 ఏళ్ల మధ్య ఉండాలి. రామాలయ విరాళాల చోరీ కేసు బయటపడిన తర్వాత సీఈవోను నియమించాలని ట్రస్టు అధికారులు భావించారు. యూపీ ప్రభుత్వం జూన్ 13న సిట్ ఏర్పాటు చేసింది. 15 రోజుల పాటు విచారణ చేపట్టారు. జూన్ 23వ తేదీన సిట్ రిపోర్టు ఇచ్చింది. జూన్ 25న 8 మంది నిందితులను అరెస్టు చేశారు. అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాత్సవ, రామశంకర్ యాదవ్ , టిన్ను యాదవ్ అరెస్టు అయినవారిలో ఉన్నారు. దర్యాప్తు సమయంలో పోలీసులు క్యాష్ రికవరీ చేశారు. శుక్లా నుంచి 20 లక్షలు రికవరీ చేశారు.

బంగారం, వెండి, విదేశీ కరెన్సీ కూడా రికవరీ చేశారు.


## త్రివర్ణ పతాకం ప్రదర్శిస్తూ ఇండియాకు స్వాతంత్ర్య దినోత్సవ

### శుభాకాంక్షలు చెప్పిన రష్యా వ్యోమగాములు



వ్యోమగాములు పాట్ర్ డుబ్రోవ్‌తోపాటు ఆంద్రే ఫెడేవ్, అన్నా కికినా అనే ముగ్గురు సభ్యుల బృందం ఒక వీడియో ద్వారా సందేశం పంపించారు. రష్యా (సోవియట్ యూని యన్) వ్యోమగామి యూరి గగారిన్ అంతరిక్ష యాత్ర చేసి, 65 ఏళ్లు పూర్తైన సందర్భాన్ని కూడా వీరు ప్రస్తావించారు. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి మానవుడిగా యూరి గగారిన్ చరిత్ర సృష్టించాడు. ఆయన ఇండియాలో కూడా పర్యటించారు. రష్యా వ్యోమగాములు మాట్లాడుతూ.. అంతరిక్షం నుంచి ఇండియా కు విషెస్ చెప్పడమే కాకుండా.. అక్కడి నుంచి ఇండియా ఎంతో అందంగా కనిపిస్తుందని ప్రశంసించారు. ఇండియా, రష్యా మధ్య మైత్రి ఇలాగే కొనసాగాలని ఆకాం క్షించారు. ఇండియా-రష్యా మధ్య అంతరిక్ష సహకారం 1975లో ప్రారంభమైంది.ఇండియా రూపొందించిన తొలి శాటిలైట్ ఆర్యభట్టను అప్పట్లో రష్యా ఆధ్వర్యంలోని సోవియట్ యూనియన్ ప్రయోగించింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఇండియా, రష్యా మధ్య అంతరిక్షంతోపాటు రక్షణ రంగం, ఇతర రంగాల్లో పరస్పర సహకారం అందించుకుంటూ బంధాన్ని కొనసాగిస్తున్నాయి. భారత తొలి వ్యోమగామి రాకేశ్ శర్మ కూడా అంతరిక్షంలోకి వెళ్లింది.

## రష్యాపై ఉక్రెయిన్ భారీ దాడి 12 మంది మృతి 39 మందికి గాయాలు



**రష్యా:** యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రష్యాకు భారీ నష్టం జరిగింది. ఈ యుద్ధం మొదలైన తర్వాత ఒకేసారి అత్యధిక ప్రాణ నష్టం సంభవించింది. రష్యా పై తాజాగా ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడిలో ఏకంగా 12 మంది మరణించారు. మరో 39 మంది వరకు గాయపడ్డారు. సెంట్రల్ రష్యా, టాటార్‌స్తాన్ పరిధిలోని నినేకామ్స్క్ పట్టణంపై ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసింది. ఈ విషయాన్ని స్థానిక మీడియా సోమవారం వెల్లడించింది. నినేకామ్స్క్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దుకు దాదాపు 1,000 కిలోమీటర్లకుపైగా దూరంలో ఉంటుంది.అంతదూరంలో ఉన్న పట్టణంపై ఉక్రెయిన్ దాడి చేయడం గమనార్హం. ఈ పట్టణం అధిక సహజ, చమురు వనరులు కలిగి ఉంది. అనేక సంఖ్యలో చమురు రిఫైనరీలు ఉన్నాయి. ఈ దాడికి సంబంధించి పలు వీడియోలు కూడా అక్కడి సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి. ఒక పారిశ్రామిక ప్రాంతంలో పేలుడు జరిగి, భారీగా పొగ వెలువడుతున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఈ దాడికి బదులుగా రష్యా కూడా ప్రతిదాడికి దిగింది. ఉక్రెయిన్ ఖార్కివ్ ప్రాంతంపై రష్యా జరిపిన దాడిలో నలుగురు పౌరులు మరణించినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. చుగివ్ జిల్లాలోని, బుగైవిక గ్రామంపై సోమవారం రష్యా జరిపిన దాడిలో భారీ ప్రాణనష్టం జరిగిందని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయని తెలిపారు.మరోవైపు ఉక్రెయిన్‌కు చెందిన 456 డ్రోన్లను రాత్రిపూట తాము కూల్చివేశామని రష్యా అధికారులు వెల్లడించారు. రష్యాపై ఉక్రెయిన్ భారీ దాడికి దిగిందన్నారు. మరణించిన వారిలో ఒక మహిళ కూడా ఉందని తెలిపారు. నాలుగేళ్లుగా ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఇరుదేశాలకు చెందిన సైనికులతోపాటు సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయారు.

## హర్మ్యూజ్ జలసంధి మళ్లీ ఉద్రిక్తం

### చమురు ట్యాంకర్‌పై ఇరాన్ క్షిపణి దాడి

**హర్మ్యూజ్ :** హర్మ్యూజ్ జలసంధి లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ జల సంధిలో చమురు ట్యాంకర్ పై ఇరాన్ క్షిపణి దాడి చేసింది. దాంతో నౌకలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దాడుల్లో పక్కనే ఉన్న మరో చమురు నౌక కూడా స్వల్పంగా దెబ్బతిన్నది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

అయితే దాడికి గురైనవి ఏ దేశానికి చెందిన ట్యాంకర్లు, సిబ్బంది ప్రాణాలతో ఉన్నారా లేదా అనే వివరాలు తెలియాల్సి ఉంది. కాగా హర్మ్యూజ్ జలసంధిలోని జల మార్గాలపై ఒమన్‌తో అమెరికా చర్చలు జరుపుతున్న వేళ ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు దక్షిణ ఇరాన్ గగనతలంలో చక్కర్లు కొడుతున్న అగ్రరాజ్య ఎంక్యూ-9 డ్రోన్‌ను ఐఆర్‌జీసీ దళాలు కూల్చివేశాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.ఇదిలావుంటే సౌదీ అరేబియా-హూతీల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి.

మంగళవారం,
ఆగస్టు 11 2026

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# ఐరన్ ట్యాబ్లెట్లను రోజూ వేసుకుంటున్నారా

## అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే

శరీర ఆరోగ్యానికి ఐరన్ ఎంతో అవసరం. ఐరన్ లోపం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. లోపం ఉన్నప్పుడు వైద్యులు ఐరన్ సప్లిమెంట్లను సూచిస్తారు. అయితే అవసరానికి మించి ఐరన్ సప్లిమెంట్లను తీసుకోవడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే వైద్యుల సూచన మేరకు సరైన మోతాదులోనే వీటిని తీసుకోవడం ముఖ్యం. ఐరన్ సప్లిమెంట్లను అధికంగా తీసుకున్నప్పుడు కొన్ని సాధారణ దుష్ప్రభావాలు కనిపిస్తాయి. ముఖ్యంగా దంతాలపై మరకలు పడడం, జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు, వికారం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. లిక్విడ్ రూపంలో ఉండే ఐరన్ సప్లిమెంట్లను నేరుగా తీసుకోవడం వల్ల దంతాలపై మరకలు పడే అవకాశం ఉంటుంది. అందువల్ల వాటిని నీరు లేదా పండ్ల రసంలో కలిపి, స్ట్రా ద్వారా తీసుకోవడం వల్ల దంతాలతో నేరుగా సంబంధం ఉండడాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం..**

ఐరన్ సప్లిమెంట్లు కొందరిలో పొట్టలో అసౌకర్యం, మలబద్ధకం, విరేచనాలు లేదా కడుపు నొప్పి వంటి జీర్ణ సంబంధిత సమస్యలకు కారణమవుతాయి. ఇలాంటి సమస్యలు ఎదురైతే ఆహారంతోపాటు లేదా భోజనానికి ముందు, తర్వాత సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. ఐరన్



ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల వికారం, వాంతులు, నోటిలో లోహం రుచి వంటి సమస్యలు వస్తాయి. మోతాదును తగ్గించడం వల్ల ఈ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అయితే సప్లిమెంట్ మోతాదును స్వయంగా మార్చకుండా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. శరీరంలో ఐరన్ అధికంగా చేరితే రక్త ప్రసరణ వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఫలితంగా రక్తపోటు తగ్గడం, నాడి బలహీనంగా లేదా వేగంగా కొట్టుకోవడం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కనిపిస్తాయి.

**చర్మం రంగుల్లో మార్పులు..**

ఐరన్ ను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల చర్మం, పెదవులు లేదా వేళ్ల చివర్ల రంగులో మార్పులు కనిపిస్తాయి. చర్మం రంగు కోల్పోవడం లేదా వేళ్ల చివర్లలో నీలిరంగు ఛాయ కనిపించడం ఐరన్ అధిక మోతాదుకు సంకేతంగా ఉంటుంది. పిల్లల విషయంలో ఐరన్ అధిక మోతాదు మరింత ప్రమాదకరంగా ఉంటుంది. అధికంగా ఐరన్ ను తీసుకోవడం వల్ల శరీరంలో జింక్ శోషణకు ఆటంకం కలుగుతుంది. జింక్ లోపం పిల్లల్లో ఎదుగుదల సమస్యలు, జుట్టు రాలడం, ఆకలి తగ్గడం, చర్మ సంబంధిత సమస్యలు, విరేచనాలు వంటి ఇబ్బందులకు దారితీస్తుంది. అందువల్ల ఐరన్ సప్లిమెంట్లు తీసుకునేవారు జింక్ సమృద్ధిగా ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవాలి. ఐరన్ సప్లిమెంట్లు తీసుకున్నప్పుడు మలం నలుపు లేదా బూడిద రంగులోకి మారడం కొంతవరకు సాధారణమే. అయితే మలం తారు మాదిరిగా నల్లగా కనిపించడం, అందులో రక్తపు చారలు కనిపించడం, కడుపులో తీవ్రమైన నొప్పి లేదా పుండ్ల వంటి లక్షణాలు ఉంటే అంతర్గత రక్తస్రావానికి సంకేతం అవుతుంది. అలాంటి పరిస్థితుల్లో వైద్యులను సంప్రదించడం అవసరం.

**ఊపిరితిత్తుల్లో ద్రవం చేరే అవకాశం..**

ఐరన్ అధికంగా తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకుపోయే అవకాశం కూడా ఉంటుంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం పాలిపోయినట్లు కనిపించడం, అధికంగా చెమటలు పట్టడం, గురక వంటి లక్షణాలు కనిపిస్తాయి. పడుకున్నప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఆందోళన కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది. శరీరానికి ఐరన్ అవసరమైనప్పటికీ, అవసరానికి మించి సప్లిమెంట్ల రూపంలో తీసుకోవడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. వయోజన పురుషులకు రోజుకు 8 మిల్లీగ్రాములు, వయోజన మహిళలకు 18 మిల్లీగ్రాములు, గర్భిణులకు 27 మిల్లీగ్రాములు, పిల్లలకు సుమారు 11 మిల్లీగ్రాముల ఐరన్ అవసరం ఉంటుంది. అయితే వ్యక్తిగత అవసరాలు భిన్నంగా ఉంటాయి కాబట్టి ఐరన్ సప్లిమెంట్లను తీసుకునే ముందు, మోతాదును నిర్ణయించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ముఖ్యం.

# కొత్తగా ప్రచారం అవుతున్న వాల్యూమెట్రిక్స్

## డైట్ ఏంటిది ఎలా ఫాలో అవ్వాలి

బరువు తగ్గాలని చాలామంది డైట్ పేరుతో ఆహారాన్ని పూర్తిగా తగ్గించుకోవడం లేదా వింతైన డైట్లను అనుసరించడం చేస్తున్నారు. స్లీపింగ్ బ్యూటీ డైట్, బేబీ ఫుడ్ డైట్, ఐస్ డైట్, సిర్ట్‌ఫుడ్ డైట్, హోల్30 డైట్ వంటి వాటి తర్వాత ఇప్పుడు వాల్యూమెట్రిక్స్ డైట్ కూడా బరువు తగ్గించే విధానంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అయితే మిగతా కొన్ని డైట్లతో పోలిస్తే ఇది తక్కువ కేలరీలు, ఎక్కువ పరిమాణంలో ఉండే ఆహారాలను ఎంచుకోవడంపై దృష్టి పెడుతుంది. వాల్యూమెట్రిక్స్ డైట్‌లో తక్కువ కేలరీలు, ఎక్కువ నీరు లేదా పీచు పదార్థాలు ఉండే ఆహారాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఇలాంటి ఆహారాలు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయని ఈ విధానం చెబుతోంది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు వంటి సహజంగా తక్కువ కేలరీలు ఉండే ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం ఇందులో ముఖ్యమైన అంశం. ఈ డైట్ విధానాన్ని పోషకాహార నిపుణురాలు బార్బరా రోల్స్ అభివృద్ధి చేశారు. ఇందులో ఏ ఆహారాన్నీ పూర్తిగా నిషేధించరు. అయితే రోజుకు తీసుకోవాల్సిన కేలరీల పరిమితిని దృష్టిలో ఉంచుకుని ఆహారాన్ని ఎంచుకోవాలని సూచిస్తారు. అంటే నచ్చిన ఆహారాన్ని పూర్తిగా మానేయడం కంటే, తక్కువ కేలరీలు ఉండే ఆహారాలతో కడుపు నిండేలా చూసుకోవడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం.

**నాలుగు గ్రూపులుగా విభజన..**

వాల్యూమెట్రిక్స్ డైట్‌లో ఆహారాలను నాలుగు గ్రూపులుగా విభజించారు. మొదటి గ్రూపులో పిండి పదార్థాలు తక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు, కొవ్వు లేని పాలు, బ్రోత్ ఆధారిత సూప్‌లు ఉంటాయి. రెండో గ్రూపులో పిండి పదార్థాలు ఉండే పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, బ్రేక్‌ఫాస్ట్ సీరియల్స్, తక్కువ కొవ్వు మాంసం, పప్పుధాన్యాలు వంటి ఆహారాలు ఉంటాయి. మూడో గ్రూపులో మాంసం, చీజ్, ఫ్రెంచ్ ఫ్రైస్, సలాడ్ డ్రెస్సింగ్, బ్రెడ్, ఐస్‌క్రీమ్, కేక్ వంటి వాటిని చేర్చారు. నాలుగో గ్రూపులో చిప్స్, చాక్లెట్ క్యాండీలు, కుకీలు, నట్స్, వెన్న, నూనె వంటి అధిక కేలరీలు ఉండే ఆహారాలు ఉంటాయి. ఇందులో మొదటి, రెండో గ్రూపులకు చెందిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. మూడో గ్రూపులోని ఆహారాలను పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. నాలుగో గ్రూపులోని ఆహారాలను వీలైనంత వరకు తగ్గించాలి. ఈ విధానంలో ప్రధానంగా తక్కువ కేలరీలున్న ఆహారాలను ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణలో ఉండి బరువు తగ్గే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఒక అధ్యయనంలో 97 మంది ఊబకాయం ఉన్న మహిళలను రెండు గ్రూపులుగా విభజించి పరిశీలించారు.



**వ్యాయామమూ ముఖ్యమే..**

ఒక గ్రూపుకు తక్కువ కొవ్వు ఆహారం, మరో గ్రూపుకు పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇచ్చే తక్కువ కేలరీల సాంద్రత కలిగిన ఆహారం అందించారు. ఏడాది తర్వాత రెండు గ్రూపుల్లోనూ బరువు తగ్గినప్పటికీ, పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇచ్చిన గ్రూపులో సుమారు 14 పౌండ్ల బరువు తగ్గగా, మరో గ్రూపులో సుమారు 10 పౌండ్ల బరువు తగ్గినట్లు అధ్యయనం తెలిపింది. వాల్యూ మెట్రిక్స్ డైట్‌లో ఆహారంతోపాటు వ్యాయామానికీ ప్రాధాన్యం ఉంటుంది. ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గేందుకు రోజుకు సుమారు 30 నుంచి 60 నిమిషాల వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. అయితే ఏదైనా డైట్ విధానాన్ని ప్రారంభించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, పోషక అవసరాలను పరిగణనలోకి తీసుకుని నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.


# రోజూ వ్యాయామం చేస్తే వృద్ధాప్యంలో

## వ్యాధులు రావు అధ్యయనంలో వెల్లడి

వ్యాయామం వల్ల కండరాలు, శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా వృద్ధాప్యను నెమ్మదించే ప్రయోజనాలు కూడా ఉన్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారిలో రోగనిరోధక వ్యవస్థ కూడా వయసుతోపాటు అంతగా క్షీణించే అవకాశాలు ఉండవని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ శారీరక చురుకుదనం కొనసాగించడం ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుందని ఈ అధ్యయనం సూచిస్తోంది. ఈ అధ్యయనం కోసం 55 నుంచి 79 ఏళ్ల మధ్య వయసున్న 125 మంది ఔత్సాహిక సైక్లిస్టులను పరిశోధకులు ఎంపిక చేశారు. వీరిలో 84 మంది పురుషులు, 41 మంది మహిళలు ఉన్నారు. పురుషులు 6.5 గంటల్లో 100 కిలోమీటర్లు, మహిళలు 5.5 గంటల్లో 60 కిలోమీటర్లు సైకిల్ తొక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ధూమపానం చేసేవారు, అధికంగా మద్యం సేవించేవారు, రక్తపోటు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని అధ్యయనం నుంచి మినహాయించారు.

**వృద్ధాప్య మార్పులను అడ్డుకోవచ్చు..**

పాల్గొన్నవారికి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయని పెద్దలతో వారి ఫలితాలను పోల్చారు. వ్యాయామం చేయని గ్రూపులో 57




నుంచి 80 ఏళ్ల మధ్య వయసున్న 75 మంది ఆరోగ్యవంతులు ఉన్నారు. వీరితోపాటు 20 నుంచి 36 ఏళ్ల మధ్య వయసున్న 55 మంది ఆరోగ్యవంతులను కూడా పోలిక కోసం పరిశీలించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే సైక్లిస్టుల్లో వయసు పెరిగినా కండరాల పరిమాణం, కండరాల బలం తగ్గడం కనిపించలేదని అధ్యయనం వెల్లడించింది. అలాగే వయసు పెరుగుతున్న కొద్దీ శరీర కొవ్వు లేదా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం కూడా కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. వ్యాయామం వృద్ధాప్యంతో వచ్చే కొన్ని శారీరక మార్పులను తగ్గించడంలో సహాయపడుతుందని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. ఈ సైక్లిస్టులు భవిష్యతులోనూ సైక్లింగ్‌ను కొనసాగిస్తూ తమ శారీరక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకుంటారో పరిశీలించేందుకు పరిశోధకులు తదుపరి అధ్యయనాలను కొనసాగించాలని భావిస్తున్నారు.

**ఆహారం కూడా ముఖ్యమే..**

వ్యాయామంతోపాటు ఆహారం కూడా ఆరోగ్యకరమైన వృద్ధాప్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొన్ని పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో సహాయపడతాయి. ఆలివ్ ఆయిల్ ఆరోగ్యకరమైన కొవ్వులైన మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లకు మంచి మూలం. శరీరానికి అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వులను అందించడంలో ఇది సహాయపడుతుంది. అధిక కోకో శాతం ఉన్న డార్క్ చాక్లెట్‌లో ఐరన్, కాపర్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉండటంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరంలో జరిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. పెరుగు కాల్షియం, ప్రోటీన్‌కు మంచి మూలం. ఇది కండరాలు, ఎముకల నష్టాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అలాగే పెరుగులో ఉండే మేలు చేసే బ్యాక్టీరియా ఆహారాన్ని జీర్ణం చేయడంలో, శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. బ్రోకలీలో విటమిన్ సి, ఆహారపు పీచు సమృద్ధిగా ఉంటాయి. ఇందులో బీటా కెరోటిన్, సెలీనియం కూడా ఉండటంతో ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా దీనిని చేర్చుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు

# నిశ్శబ్దం ఓ ఆయుధం



నిశ్శబ్దం ప్రపంచంలో అరుదైన సంపద. అది ఏకాగ్రతను, మానసిక స్పష్టతను అందిస్తుంది. రోజూ రెండు గంటల పాటు నిశ్శబ్దంగా ఉంటే.. మెదడులోని 'హిప్పోకాంపస్' భాగం లో కణాల వృద్ధి మెరుగ్గా జరుగు తుందని డ్యూక్ యూనివర్సిటీ అధ్యయనంలో తేలింది.

నిశ్శబ్దంతో మెదడుకు విశ్రాంతి లభిస్తుంది. ఫలితంగా ఏకాగ్రత పెరుగుతుంది. కొత్త ఉత్సాహం లభిస్తుంది. సులభంగా నిద్రలోకి జారుకుంటారు. ఆ అలవాటు నాడీవ్యవస్థను శాంతపరిచి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇదొక మెంటల్ రీసెట్ టూల్‌గా పనిచేస్తుంది. ఉదయం నిద్ర లేచిన తరువాత పది నిమిషాల పాటు నిశ్శబ్ద వాతా వరణంలో నడక, ధ్యానం చేయడం వల్ల శరీరానికి అవసర మైన శక్తి లభిస్తుంది. మనసు ఉల్లా సంగా మారుతుంది. సైలెన్స్ క్రియేటివిటీని పెంచు తుంది. సమస్యను వేగంగా పరిష్కరించే సామర్థ్యాన్ని ఇస్తుంది. ప్రశాంత వాతావరణంలో మెదడు 'డీఫాల్ట్ మోడ్ నెట్‌వర్క్' యాక్టివిటీలోకి వెళుతుంది. దీనివల్ల పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. ఊహాశక్తి పెరుగు తుంది.

కొత్త ఆలోచనలు రావడానికి, సమస్య పరిష్కారానికి ఈ మోడ్ చాలా అవసరం. నిశ్శబ్ద వాతావరణానికి, నేర్చుకోవడానికి సంబంధం ఉంది. ఎక్కువ శబ్దాలు ఉన్న చోట ఏకాగ్రత కోల్పోతారు. నేర్చుకోవడంలో ఇబ్బందిపడతారని యూపీఎంసీ హెల్త్ రిపోర్టులో పేర్కొంది. నిశ్శబ్ద వాతావరణంలో ఏదైనా సరే వేగంగా గ్రహిస్తారు. మానసిక ఒత్తిడితో అలసిపోయినప్పుడు నిశ్శబ్దం సహజ మందులా పనిచేస్తుంది. భావోద్వేగాలు సమతుల్యమవుతాయి. ఆలోచనలు స్పష్టంగా ఉంటాయి.

మనసును సర్దుబాటు చేసుకునేందుకు నిశ్శబ్దం అద్భుతమైన సాధనం. ఇది మనలోని మనతో అనుసంధానం కావడానికి సాయపడుతుంది. నిశ్శబ్దం మానసిక శక్తిని పునరుద్ధరిస్తుందని సైకాలజీ స్టడీలో తేలింది.

నిశ్శబ్దం ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజూ కాసేపు నిశ్శబ్దంగా ఉండటం వల్ల స్ట్రెస్ లెవెల్స్ గణనీయంగా తగ్గుతున్నట్టు అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్స్ 'స్ట్రెస్ ఇన్ అమెరికా' పేరుతో విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.

నిశ్శబ్ద వాతావరణంలో ధ్యానం చేయడం, ప్రశాంతంగా కూర్చోవడం వంటి అలవాట్లు డోపమైన్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. నిశ్శబ్దంగాకాసేపు ధ్యానం చేసేవారు మానసిక స్పష్టత కలిగి ఉంటారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. నిశ్శబ్దం ఓపికను పెంచు తుంది. లంచ్ బ్రేక్ సమయంలో పది నిమిషాలు నిశ్శబ్దంగా ఉం టే కనుక మైండ్ రీసెట్ అవుతుంది.

ఓపిక రెట్టింపవు తుంది. రెండు నిమిషాల నిశ్శబ్దం పారాసిం పథిక్ నర్వస్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేస్తుంది. ఫలితంగా హార్ట్‌రేట్ నెమ్మదిస్తుంది. కార్టిసాల్ లెవెల్స్ తగ్గుతాయి.

# కార్న్ పాలక్ కిచిడీ

**కావలసిన పదార్థాలు:** పాలకూర తరుగు – నాలుగు కప్పులు, బాస్మతి బియ్యం – కప్పు, పెసర పప్పు గుండ్లు – స్పూను, స్వీట్ కార్న్ రెండు కప్పులు, పసుపు – అర స్పూను, అల్లంవెలుల్లి పేస్టు – రెండున్నర స్పూన్లు, ఉల్లి ముక్కలు – కప్పు, టమాటా ముక్కలు – అర కప్పు, కారం – అర స్పూను, గరం మసాలా స్పూను, ధనియాల పొడి – అర స్పూను, దాల్చిన చెక్క – చిన్న ముక్క, లవంగం – ఒకటి, యాలకులు – రెండు, కొత్తిమీర, కరివేపాకు – స్పూను, పచ్చి మిర్చి ముక్కలు రెండు స్పూన్లు, జీలకర్ర పొడి – రెండు స్పూన్లు, ఉప్పు, నీళ్లు, నెయ్యి – తగినంత.

**తయారుచేసే విధానం:** ఓ గిన్నెలో బియ్యాన్ని అరగంట పాటు నానబెట్టాలి. ప్రెషర్ కుక్కర్ లో వడగట్టిన బియ్యం, పెసర పప్పు, పసుపు, ఉప్పు, స్వీట్‌కార్న్, రెండు కప్పుల నీళ్లు వేసి అన్నీ కలిపి మూతపెట్టాలి. మూడు విజిల్స్ తరవాత దించేయాలి. కాస్త నీళ్లు పోసి,



పాలకూర స్మూతీ చేసుకోవాలి. ఓ ప్యాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి అల్లంవెల్లుల్లి పేస్టు వేయాలి. ఘుమఘుమలాడుతుంటే ఉల్లి, టమాటా ముక్కలు చేర్చాలి. ఉల్లి రంగు మారాక, పాలకూర ప్యూరీ, కారం, గరం మసాలా, ధనియాల పొడి వేసి కలపాలి. ఆ తరవాత ఉడికిన పప్పుబియ్యం, కొంచెం నీళ్లు చేర్చి రెండు నిమిషాలు ఉడికించాలి. మరో చిన్న ప్యాన్‌లో కాస్త నెయ్యి వేసి లవంగాలు, జీలకర్ర, యాలకులు, దాల్చిన చెక్క, కొత్తిమీర, పచ్చి మిరపతో పోపు పెట్టి కార్న్ పాలక్ కిచిడీలో కలిపితే సరి.

## నిద్రలేమి సమస్య ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవే హాయిగా నిద్రించవచ్చు

ఆరోగ్యంగా ఉండడానికి తగినంత నిద్ర ఎంతో అవసరం. అయితే వృత్తిపరమైన ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, శారీరక శ్రమ తక్కువగా ఉండే జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో చాలామందిలో నిద్ర విధానం దెబ్బతింటోంది. సాధారణంగా రోజుకు 8 గంటల నిద్ర ఆరోగ్యానికి మంచిదిగా వైద్యులు చెబుతుంటారు. కానీ ప్రస్తుత జీవనశైలిలో ప్రతిరోజూ 8 గంటలు నిద్రపోవడం చాలామందికి సాధ్యం కావడం లేదు. తగినంత నిద్ర లేకపోవడం లేదా నిద్ర సమయాల్లో తరచూ మార్పులు రావడం వల్ల స్వల్పకాలికంగానే కాకుండా దీర్ఘకాలంలోనూ ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. చిరాకు, ఏకాగ్రత తగ్గడం, మెదడు పనితీరుపై ప్రభావం, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్‌కు కూడా దారితీస్తోంది. రాత్రి పడుకునే ముందు ఎక్కువగా తినడం లేదా పడుకునే సమయానికి చాలా దగ్గరగా భోజనం చేయడం వల్ల గుండెల్లో మంట, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. దీంతో నిద్రపోవడం కష్టంగా మారుతుంది. అందువల్ల రాత్రివేళ పడుకునే ముందు అతిగా తినడం, మధ్యలో అనవసరంగా స్నాక్స్ తీసుకోవడం వంటివి తగ్గించుకోవాలి.

**క్రమబద్ధమైన అలవాటు ముఖ్యం..**

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం వంటి క్రమబద్ధమైన నిద్ర అలవాటును పాటించడం కూడా ముఖ్యమే. వారాంతాల్లో కూడా నిద్ర సమయాన్ని ఎక్కువగా మార్చకుండా చూసుకోవడం వల్ల శరీరంలోని జీవ గడియారం క్రమబద్ధంగా పనిచేయడానికి సహాయపడుతుంది. శరీరానికి ఒక సహజమైన జీవ గడియారం ఉంటుంది. అది సక్రమంగా పనిచేస్తే రాత్రి నిద్రపోవడం, నిద్రను కొనసాగించడం సులభమవుతుంది. శారీరక శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి కూడా నిద్రపై ప్రభావం చూపిస్తుంది. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడం వల్ల రాత్రివేళ మెరుగైన నిద్ర పొందేందుకు సహాయపడుతుంది. వ్యాయామం తీవ్రంగా ఉండాల్సిన అవసరం లేదు, తేలికపాటి శారీరక కార్యకలాపాలు కూడా నిద్రకు ఉపయో గపడతాయి. రాత్రివేళ మద్యం, సిగరెట్లు, కెఫీన్ వంటి వాటిని తీసుకోవడం నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

# రా బంధువు

మూగజీవుల మనుగడ–మన బాధ్యత' అంశంగా జిల్లాస్థాయిలో వివిధ రకాల పోటీలు జరుగుతున్నాయి. ఎంతోమంది పిల్లలు హాజరయ్యారు. ఉపన్యాసాల విభాగం లో..'వినయ్, బైపీసీ సెకండ్ ఇయర్, సాంఘిక సంక్షేమ కళాశాల, నర్సంపేట, వరంగల్' అన్న పిలుపుకి.. వినయ్ ఉత్సాహంతో సైన్స్ మాస్టారు వైపు చూశాడు. 'బెస్ట్ ఆఫ్ లక్' అని భుజం తట్టి.. అతనిలో మరింత విశ్వాసం నింపాడు మాస్టారు. వయసులో చిన్నవాడైనా వయసుకు మించి ఆలోచించే తత్వం వినయ్ ది. అతను అడిగే కొన్ని ప్రశ్నలకు ఉపాధ్యాయులు కూడా ఆశ్చర్యపోవడంలో అతిశయోక్తి లేదు. తనే క్లాస్ ఫస్ట్. అందుచేత మాస్టారు పట్టుబట్టి, వారం రోజులుగా కష్టపడి అతన్ని పోటీకి సిద్ధం చేశాడు. వినయ్ మైక్ పట్టుకుని సభకి నమస్కరించి, "సమస్త జీవరాశుల్లో మనిషి తెలివైనవాడు. అన్నిటిపైనా ఆధిపత్యాన్ని చెలాయిస్తూ చివరికి ఇతర ప్రాణుల జీవించే హక్కును హరిస్తున్నాడు. మనిషి చేస్తున్న తప్పుల భారాన్ని మూగజీవాలు మౌనంగా మోస్తున్నాయి!" అని మొదలుపెట్టి, సాధ్యమైనన్ని విషయాలను వివరించాడు. అతని మాటల్లో జీవుల మీద తనకున్న ప్రేమ కనిపిస్తోంది. న్యాయనిర్ణేతలు కన్నార్పకుండా వింటున్నారు. "పుట్టిన ప్రతి జీవీ మరణించి మట్టిలో కలసిపోవాల్సిందే. ఆఖరికి మనల్ని కన్నవారైనా, మనంకన్నవారైనా సరే..





# 40 ఎకరాల బీడు భూమి నుంచి అత్యాధునిక
# సీఓఈ వరకు జై షా విజన్ ఇదే

ఒకప్పుడు ఖాళీగా ఉన్న 40 ఎకరాల భూమి.. ఇప్పుడు ప్రపంచ స్థాయి క్రికెట్ మౌలిక సదుపాయాలకు చిరునామాగా మారింది. బీసీసీఐ ఆధ్వర్యంలో బెంగళూరులో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) వెనుక బీసీసీఐ మాజీ కార్యదర్శి, ఐసీసీ ప్రస్తుత ఛైర్మన్ జై షా పాత్ర అత్యంత కీలకం. కొంతకాలంగా ఆటగాళ్ల ఫిట్‌నెస్ గురించి సీఓఈ తరుచూ వార్తల్లో నిలు స్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సీఓఈను బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా, బోర్డు అధికారులు సందర్శించారు. సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అయితే 40 ఎకరాల బీడు భూమి నుంచి అత్యాధునిక సదుపాయాలతో కూడిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా రూపుదిద్దుకున్న తీరును దేవజిత్ సైకియా వివరించారు.




**అందరినీ ఒప్పించి.. వేగంగా పనులు**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లోని సభ్యులందరినీ జై షా ఒప్పించారని సైకియా తెలిపారు. అప్పటివరకు ఉన్న తాత్కాలిక నేషనల్ క్రికెట్ అకాడమీ వ్యవస్థకు స్వస్తి పలికి.. ఆధునిక సదుపాయాలతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. 'పనులు ప్రారంభించేందుకు ముందు ఎన్నో న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యాయి. జై షా స్వయంగా పలుమార్లు ఇక్కడికి వచ్చి ఆ అడ్డంకులను పరిష్కరించారు. భూమిని క్రమబద్ధీకరించాల్సి వచ్చింది. 40 ఎకరాల భూమి ఖాళీగా ఉండటంతో దాన్ని తిరిగి తీసుకోవాలని చాలామంది ప్రయత్నించారు. అప్పుడు జై షా కృషి మరువలేనిది. చివరకు అన్ని సమస్యలను పరిష్కరించిన తర్వాత 2022 ఫిబ్రవరి 14న పనులు ప్రారంభించాం' అని సైకియా తెలిపారు.

**రెండేళ్లలోనే భారీ మౌలిక సదుపాయాలు..**

నేషనల్ క్రికెట్ అకాడమీ నుంచి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మారే ప్రక్రియలో భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా కీలక పాత్ర పోషించారు. రాహుల్ ద్రవిడ్ భారత జట్టు ప్రధాన కోచ్‌గా వెళ్లిన తర్వాత.. అకాడమీ కార్యకలాపాల్లో కొనసాగింపు ఉండేలా జై షా, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ తనను సంప్రదించారని లక్ష్మణ్ గతంలో వెల్లడించాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణంలో జై షా ప్రత్యక్షంగా చూపిన ఆసక్తిని కూడా లక్ష్మణ్ గుర్తుచేసుకున్నాడు. ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో జరిగిన సమావేశాలకు హాజరవుతూ.. ప్రతి అంశాన్ని పర్యవేక్షించేవారని చెప్పాడు.

'దాదాపు రెండేళ్ల వ్యవధిలోనే మొత్తం మౌలిక సదుపాయాలు సిద్ధమయ్యాయి. జై షా చూపించిన ఆసక్తి, పట్టుదల ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటి' అని లక్ష్మణ్ పేర్కొన్నాడు. 2022 ఫిబ్రవరి 14న ఈ నిర్మాణ పనులు ప్రారంభించగా.. 2024 నవంబర్‌లో సీఓఈ కార్యకలాపాలు మొదలైన సంగతి తెలిసిందే.

# 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చేరేందుకు
## సిద్ధంగా ఉన్నా భువనేశ్వర్ కుమార్




భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ మరోసారి వార్తల్లో నిలిచాడు. 2027 వన్డే ప్రపంచ కప్ నేపథ్యంలో భువీని టీమిండియాలోకి తిరిగి తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుత ప్రదర్శన చేసిన భువీ.. 28 వికెట్లు పడగొట్టి వరుసగా జట్టు రెండోసారి టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం భారత పేసర్లను గాయాల సమస్య వేధిస్తుండటంతో భువీని జట్టులోకి తీసుకోవాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆగస్టు 14 నుంచి జరగనున్న యూపీ టీ20 లీగ్‌లో భువీ లఖ్‌నవూ ఫాల్కన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఈ లీగ్‌కు ముందు భువీ మాట్లాడుతూ.. 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడే అవకాశంపై స్పందించాడుజాతీయ జట్టు నుంచి పిలుపు వస్తే ఎందుకు వద్దంటాను? భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎప్పుడూ సిద్ధమే. అయితే ఎంతమేర సిద్ధంగా ఉన్నానో కచ్చితంగా చెప్పలేను. నా పని క్రికెట్ ఆడటమే. అందుకే యూపీ టీ20 లీగ్‌లో ఆడేందుకు వచ్చా. మరో స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో ఇక్కడి రాలేదు. ఐపీఎల్‌లోనూ జట్టు కోసం పరుగులు, వికెట్లు సాధించి మ్యాచ్‌లు గెలిపించాలనే ఉద్దేశంతోనే ఆడాను. ఎవరో ఏదో చెప్పారనో.. ఇంకా వేరే కారణాలతోనో ఇక్కడ ఆడటం లేదు. జాతీయ జట్టులో ఆడేందుకు ఎంత సిద్ధంగా ఉన్నానన్నది నా చేతుల్లో లేదు. నన్ను ఎంపిక చేయాలా వద్దా అనేది సెలెక్టర్ల నిర్ణయం' అని భువీ స్పష్టం చేశాడు.

**లఖ్‌నవూ ఫాల్కన్స్‌కు కెప్టెన్‌గా..**

ఆగస్టు 14 నుంచి ప్రారంభం కానున్న యూపీ టీ20 లీగ్ నాలుగో సీజన్‌లో భువనేశ్వర్ కుమార్ లఖ్‌నవూ ఫాల్కన్స్‌కు నాయకత్వం వహించనున్నాడు. 24 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 34 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. తొలిసారిగా రెండు నగరాల్లో పోటీలు జరగనున్నాయి. లఖ్‌నవూలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో లీగ్ మ్యాచలు.. అనంతరం కాన్పూర్‌లోని గ్రీన్‌పార్క్ స్టేడియంలో మ్యాచ్‌లుజరగనున్నాయి.

# ఫిట్‌నెస్ కోసం 17 కిలోలు తగ్గాడు
# సర్ఫరాజ్ ఖాన్ ఈసారైనా నిరూపించుకుంటాడా

భారత టెస్టు జట్టులోకి సర్ఫరాజ్ ఖాన్ రెండేళ్ల తర్వాత తిరిగి వచ్చాడు. శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ అతడిని ఎంపిక చేసింది. స్టార్ ఓపెనర్ సాయి సుదర్శన్ గాయం కారణంగా జట్టుకు దూరం కావడంతో సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం దక్కింది. అయితే జట్టులో స్థానం కోల్పోయిన అతడు.. రీఎంట్రీ ఇవ్వడం వెనుక ఎంతో కఠోర శ్రమనే ఉంది. ఏడాదిన్నరగా కశ్మీర్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటూ.. ఏకంగా 17 కిలోల బరువు తగ్గాడు. అనూహ్యంగా జట్టులో చోటు సంపాదించుకున్న సర్ఫరాజ్.. ఈసారైనా నిరూపించుకుంటాడా? అనేది చూడాల్సి ఉంది.




**కశ్మీర్‌లో గంటల తరబడి సాధన**

ముంబైలో వర్షాల కారణంగా సరిగ్గా సాధన చేసే అవకాశం లేకపోవడంతో సర్ఫరాజ్ కశ్మీర్‌కు వెళ్లాడు. అక్కడ నెట్ బౌలర్లు, రాష్ట్ర జట్టు ఆటగాళ్లతో కలిసి గంటల తరబడి బ్యాటింగ్ సాధన చేశాడు. అంతేకాకుండా ముంబైలోని ఎంసీఏ ఇండోర్ సదుపాయంలో ఆస్ట్రోటర్ఫ్‌పై స్కిల్స్ ట్రైనింగ్ తీసుకున్నాడు. కుర్లాలోని ఎర్ర మట్టి పిచ్‌లపై స్పిన్‌ను ఎదుర్కొంటూ ప్రత్యేకంగా సాధన చేశాడు. ఐపీఎల్ తర్వాత ముంబై టీ20 లీగ్‌లోనూ సర్ఫరాజ్ ఆకట్టుకునే ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో తన ఆటను మెరుగుపరుచుకోవడంతో పాటు.. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా సిద్ధమయ్యాడు.

**స్పిన్ ఆడటంలో దిట్ట..!**

సాయి సుదర్శన్ గాయం ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో సెలక్టర్ల ముందు సర్ఫరాజ్, రుతురాజ్ గైక్వాడ్, షేక్ రషీద్ పేర్లు ఉన్నాయి. వీరిలో స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే విషయంలో సర్ఫరాజ్ సరైన ఎంపికగా భావించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ తర్వాత ప్రస్తుత భారత జట్టులో స్పిన్‌ను అత్యుత్తమంగా ఆడగల బ్యాటర్లలో సర్ఫరాజ్ ఒకడని జట్టు వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ధ్రువ్ జురెల్ స్పిన్‌ను ఎదుర్కొనే విషయంలో ఇబ్బందులు పడుతున్నాడు. సర్ఫరాజ్‌కు స్వీప్‌తో పాటు రివర్స్ స్వీప్ ఆడే సామర్థ్యం ఉండటంతో శ్రీలంక స్పిన్ పిచ్‌లపై అతడు కీలకంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం తిరిగి జట్టులో చోటు దక్కించుకున్న సర్ఫరాజ్.. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య తదితరులను ఎదుర్కొనిఉంది.

## జట్టు నుంచి పిలుపు రాకపోయినా ప్రయత్నాలు ఆపొద్దు
# షమీకి జహీర్ ఖాన్ సూచన




భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ భవిష్యత్తుపై మాజీ క్రికెటర్ జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం భారత సెలెక్టర్ల ఆలోచనల్లో షమీకి చోటు కనిపించడం లేదని.. అయినప్పటికీ అతడు తన ప్రయత్నాలను ఆపొద్దని సూచించాడు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో పెట్టుకుని భారత జట్టు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతోంది. మరోవైపు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో అతడి స్థానాన్ని భర్తీ చేసే ప్రత్యామ్నాయాలపై సెలెక్టర్లు దృష్టి సారించారు. అయినప్పటికీ షమీ పేరు మాత్రం ఎంపిక సమావేశాల్లో పెద్దగా చర్చకు రావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో జహీర్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'షమీ మ్యాచ్‌లు ఆడుతూ అత్యుత్తమ ప్రదర్శన కొనసాగిస్తే జాతీయ జట్టు నుంచి ఎప్పుడైనా పిలుపు అందే అవకాశం ఉంటుంది. జట్టులో ఎంపిక చేయాలా? వద్దా? అనేది పూర్తిగా సెలెక్టర్ల నిర్ణయం. అయితే ఒక ప్లేయర్‌గా తన చేతుల్లో ఉన్న పనిని పూర్తి చేయాలి. మీరు ఎలా ముందుకు వెళ్లాలనుకుంటున్నారనేది మీ నిర్ణయం. మ్యాచ్‌లు ఆడుతూ బాగా రాణిస్తే జట్టు ఎంపికకు అందుబాటులో ఉంటారు. జట్టు ఆలోచన ఒకలా ఉండొచ్చు. కానీ ఆటగాడిగా మీ ఆలోచన కూడా ముఖ్యమే. జట్టుకు సేవ చేయాలనుకుంటే మీరు ఆ దిశగా ప్రయత్నించాలి. షమీ ప్రస్తుతం అదే చేస్తున్నాడు. అతడు మ్యాచ్‌లు ఆడుతున్నాడు. వికెట్లు పడగొడుతున్నాడు. అత్యుత్తమంగా రాణిస్తున్నాడు. ఇప్పుడు అతడికి అది చాలా ముఖ్యం' అని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు.

**గాయాలపైన జహీర్ స్పందనిదే..**

భారత జట్టులో వరుసగా చోటు చేసుకుంటున్న గాయాలపైనా జహీర్ ఖాన్ స్పందించాడు. బుమ్రాతో పాటు వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య తదితర ప్లేయర్లు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించాడు. 'గాయాలు ప్రతి ఆటగాడి ప్రయాణంలో భాగమే. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుకోవచ్చు. అయితే గాయాలు సంభవించే సమయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలి. ముఖ్యం గా పేసర్ గాయపడినప్పుడు లేదా కష్టమైన దశను ఎదుర్కొంటున్నప్పుడు మన నియంత్రణలో ఉన్న అంశాలపై దృష్టి పెట్టాలి. గాయానికి అసలు కారణం ఏంటో తెలుసుకునే వరకు ముందుకు వెళ్లడం కష్టం' తెలిపాడు.

# బుమ్రా కాదు ఆ స్టార్ ప్లేయర్
## గాయాలపై వీవీఎస్ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు

టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి వరుస గాయాలపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) హెడ్, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందించాడు. ఆల్‌రౌండర్‌గా నితీశ్‌పై అధికంగా ఉండే వర్క్‌లోడ్‌ను ఎలా సమర్థంగా నిర్వహించాలో అతడితో చర్చిస్తున్నామని చెప్పాడు. గాయాలు ఆటలో భాగమేనని, అయితే వాటి నుంచి త్వరగా కోలుకునేందుకు ఆటగాళ్లు తమ ఫిట్‌నెస్‌ను మెరుగ్గా నిర్వహించుకోవాలని సూచించాడు. ఇటీవల పలువురు భారత ఆటగాళ్లు గాయాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సీఓఈని సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న రిహాబిలిటేషన్, ఇంజూరీ మేనేజ్‌మెంట్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ నితీశ్ విషయంలో సీఓఈ అనుసరిస్తున్న విధానాన్ని వివరించాడు. నితీశ్ ఇటీవల తొడ కండరాల గాయానికి గురయ్యాడు. దీంతో ఐర్లాండ్, ఇంగ్లండ్, జింబాబ్వే సిరీస్‌లకు అతడు దూరమైన సంగతి తెలిసిందే. 'ఆల్‌రౌండర్‌గా నితీశ్‌పై ఎక్కువ వర్క్‌లోడ్ ఉంటుంది. మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలోనే కాకుండా, జట్టులో లేని విరామ సమయాల్లోనూ ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి. గాయాలు ఆటలో భాగమే. అయితే ఆల్‌రౌండర్‌గా తనపై ఉన్న భారాన్ని ఎలా సమర్థంగా నిర్వహించుకోవాలో అతడు తెలుసుకోవాలి. ప్రస్తుతం క్రికెట్‌లో ప్లేయర్లకు పెద్దగా ఆఫ్-సీజన్ ఉండటం లేదు. ఐపీఎల్, రాష్ట్ర జట్టు తరఫున క్రికెట్ ఆడటం, దేశవాళీ టోర్నీలు, అంతర్జాతీయ మ్యాచ్‌లతో ఆటగాళ్లు బిజీగా ఉంటున్నారు. అందువల్ల మ్యాచ్‌ల మధ్య లభించే స్వల్ప విరామాలను ఫిట్‌నెస్ మెరుగుపర్చుకునేందుకు సమర్థంగా వినియోగించుకోవాలి' అని లక్ష్మణ్ సూచించాడు.




**సీజన్‌కు ముందు ప్రత్యేక ఫిట్‌నెస్ పరీక్షలు..**

సీజన్ ప్రారంభానికి ముందు కాంట్రాక్ట్ ఆటగాళ్లతో పాటు భవిష్యత్తులో జట్టుకు ఎంపికయ్యే క్రికెటర్లకు పలు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లక్ష్మణ్ తెలిపాడు. నేషనల్ ఫిట్‌నెస్ టెస్టింగ్ క్రైటీరియా (చీఖీజ)లో భాగంగా వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పాడు. తాజాగా టీమిండియా స్ట్రెంత్, కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లె రూక్స్ సూచనతో 'బ్రోంకో టెస్ట్'ను కూడా ప్రవేశపెట్టినట్లు వెల్లడించాడు. అయితే సిరీస్ జరుగుతున్న సమయంలో యో-యో టెస్ట్ నిర్వహించడం సాధ్యం కాదని లక్ష్మణ్ స్పష్టం చేశాడు. యో-యో టెస్ట్ ఆటగాళ్ల శరీరంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని వివరించాడు. దీనికి బదులుగా బ్రోంకో టెస్ట్‌ను కండిషనింగ్ సెషన్‌గా ఉపయోగించవచ్చని, తద్వారా ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయులను కూడా అంచనా వేయొచ్చని చెప్పాడు. నితీశ్ విషయంలోనే కాకుండా అన్ని ఆటగాళ్ల విషయంలోనూ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై సీఓఈ దృష్టి పెడుతోందని లక్ష్మణ్ స్పష్టం చేశాడు.

# ప్రాక్టీస్‌లో మనదే పైచేయి

కొలంబో: శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌ను విజయంతో ముగించింది. రెండో ఇన్నింగ్స్‌లో లంక ఎలెవన్ నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యాన్ని భారత్.. 45 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి పూర్తిచేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (61), శుభ్‌మన్ గిల్ (44) శతాధిక భాగస్వామ్యానికి తోడు ఆఖర్లో సిరాజ్ (15 బంతుల్లో 32 నాటౌట్, 1 ఫోర్, 4 సిక్స్‌లు) మెరుపులతో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. అంతకుముందు రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 200/6 వద్ద డిక్లేర్డ్ చేసింది. నిషాంత్ ఫెర్నాండో (63), నిపుణ్ ధనంజయ (46) రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా (2/33), గుర్నూర్ (2/37) ప్రత్యర్థిని కట్టడిచేశారు. బంతితో రాణించిన జడ్డూ.. బ్యాట్‌తోనూ మెరిసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.రెండు సెషన్లు ఆడినా..ఓవర్ నైట్ స్కోరు 357/6 వద్దే తొలి ఇన్నింగ్స్‌ను భారత్ డిక్లేర్డ్ చేయగా మూడో రోజు రెండు సెషన్లు ఆడిన లంకేయులు.. ధాటిగా రన్స్ రాబట్టలేక పోయారు. ఓపెనర్ నిషాంత్ బౌండరీలతో ఆకట్టుకున్నా టాపార్డర్‌లో అతడికి సహకరించేవారే కరువయ్యారు. తొలుత సిరాజ్.. రవీందు (8)ను వికెట్లముందు దొరకబుచ్చుకుని భారత్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు.

# గోల్ కొట్టిన ఆనందంలో జంప్
## స్టేడియం టన్నెల్‌లో పడ్డ ప్లేయర్

బ్రెజిల్(దీత్తీఓఅశ్రీ)లో ఓ గమ్మత్తు ఘటన జరిగింది. ఫుట్‌బాల్ టోర్నీలో ఓ ప్లేయర్ గోల్ కొట్టిన సందర్భాన్ని ఎంజాయ్ చేయబోయి.. అనుకోకుండా అతను స్టేడియం టన్నెల్‌లో పడ్డాడు. కోరిటిబా క్లబ్ డిఫెండర్ జేసీ మరనహో.. చాపకోనిస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ కొట్టాడు. అయితే గోల్ పోస్టు నుంచి సంబరాలు చేసుకుంటూ ప్రేక్షకుల వైపు వెళ్లాడు. కొంత దూరంలో ఉన్న అడ్వర్టైజింగ్ బోర్డును ఆ సంతోషంలో దూకేశాడు. కానీ ఆ సందర్భంలో అనూహ్య ఘటన జరిగింది. బోర్డు వెనుక ఉన్న స్టేడియం టన్నెల్‌లో ఆ ప్లేయర్ పడిపోయాడు. ఈ ఘటన నవ్వు తెప్పిస్తున్నా.. గోల్ సంబరం వల్ల ఆ ప్లేయర్ తీవ్రంగా గాయపడ్డాడు.టన్నెల్‌లో పడిన తర్వాత కాసేపటికి ప్లేయర్ జేసీ మళ్లీ బయ టకు వచ్చాడు. మడిమ దెబ్బతిన్నా.. గోల్ కొట్టానన్న సంతోషంతో గంతులేశాడు. కానీ కాసేపటికి ఆ ప్లేయర్ గాయం వల్ల మ్యాచ్‌ను వీడాడు. అయితే వీఏఆర్ వీడియో రివ్యూ ద్వార జేసీ కొట్టింది గోల్ కాదని తేల్చారు.

ప్లేయర్ ఆఫ్‌సైడ్ ఉన్నట్లు రూల్ చేశారు. ఏదేమైనా చివరకు జేసీకి చెందిన కోరిటిబా జట్టు మ్యాచ్‌లో విజయం సాధించింది. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతోంది. అయితే ఇదే స్టేడియంలో గతంలోనూ ఇలాంటి ఘటనే జరిగింది.

2014లో కెమరూన్ జట్టు ప్లేయర్ జోయల్ కూడా సెలబ్రేషన్‌లో భాగం గా అడ్వర్టైజింగ్ బోర్డు వద్ద జంప్ చేసి స్టేడి యం టన్నెల్‌లో పడ్డాడు.

# అఖిల్ నెక్స్ట్ మూవీపై వస్తున్న వార్తలకు చెక్ క్లారిటీ

## ఇచ్చిన టీమ్ అధికారిక ప్రకటన ఎప్పుడంటే

అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని ఎట్టకేలకు తన కెరీర్‌లో కీలక విజయాన్ని అందుకున్నారు. ఇటీవల వచ్చిన గ్రామీణ నేపథ్య యాక్షన్ డ్రామా 'లెనిన్' తో అఖిల్ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన కెరీర్‌లో వచ్చిన సినిమాల్లో ఇదే తొలి భారీ కమర్షియల్ హిట్‌గా నిలవడంతో అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. చాలా కాలంగా అఖిల్‌కు సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు 'లెనిన్' విజయం భారీ రిలీఫ్ ఇచ్చింది. ఈ సినిమా సక్సెస్‌తో అఖిల్ తదుపరి ప్రాజెక్ట్‌పై సహజంగానే ఆసక్తి పెరిగింది. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో అఖిల్ నెక్ట్స్ మూవీకి సంబంధించి పలు రకాల వార్తలు, రూమర్స్ వైరల్ అవుతున్నాయి.అఖిల్ తదుపరి సినిమాకు సంబంధించి కొన్ని ప్రాజెక్టులు ఫైనల్ అయ్యాయని, పలువురు దర్శకులతో ఆయన చర్చలు జరుపుతున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని అఖిల్ టీమ్ స్పష్టం



చేసింది. ఈ మేరకు అఖిల్ అక్కినేని టీమ్ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. అఖిల్ తన తదుపరి సినిమాను ఇంకా ఏదీ సైన్ చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఎలాంటి వార్తలను నమ్మవద్దని, వాటిని మరింతగా ప్రచారం చేయవద్దని అభిమానులు, మీడియాను కోరింది. అఖిల్ తదుపరి ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను త్వరలోనే వెల్లడిస్తామని ఆయన టీమ్ తెలిపింది. దీంతో ప్రస్తుతం అఖిల్ నెక్ట్స్ మూవీపై వస్తున్న వార్తలన్నీ కేవలం ఊహాగానాలేనని స్పష్టమైంది.'లెనిన్' వంటి భారీ విజయం తర్వాత అఖిల్ తన తదుపరి సినిమాను చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ముఖ్యంగా తన కెరీర్‌కు మంచి టర్నింగ్ పాయింట్ ఇచ్చిన 'లెనిన్' తర్వాత వచ్చే సినిమా కూడా అదే స్థాయిలో ఉండాలని అక్కినేని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అఖిల్ కెరీర్‌లో ఇప్పటివరకు పలు విభిన్నమైన కథలను ప్రయత్నించినప్పటికీ.. ఆశించిన స్థాయిలో భారీ కమర్షియల్ విజయాన్ని అందుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో 'లెనిన్' విజయం ఆయనకు ఎంతో కీలకంగా మారింది. గ్రామీణ నేపథ్యం, యాక్షన్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమాలో అఖిల్ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమా విజయంతో అఖిల్ మార్కెట్‌పై కూడా పాజిటివ్ బజ్ ఏర్పడింది.

ఈ జోష్‌లోనే ఆయన తదుపరి సినిమాపై అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మాత్రం అఖిల్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్‌ను ఇంకా ఫైనల్ చేయలేదు. దర్శకుడు, కథ, నిర్మాణ సంస్థ తదితర వివరాలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. త్వరలోనే అఖిల్ తదుపరి సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందని టీమ్ స్పష్టం చేయడంతో.. అభిమానుల చూపులన్నీ ఆ అనౌన్స్‌మెంట్‌పైనే ఉన్నాయి

# శంకర్ కొత్త సినిమాపై క్రేజీ

## టాక్ అజిత్ రిస్క్ చేస్తున్నాడా



90లలోనే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అతి కొద్దిమంది భారతీయ దర్శకుల్లో శంకర్ టాప్‌లో ఉంటాడని తెలిసిందే. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి సూపర్ హిట్స్ అందించిన శంకర్ చాలాకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. రోబో తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు అందుకోని డైరెక్టర్ శంకర్ ఇండియన్ 3 చేయాల్సి ఉండగా పెండింగ్‌లో పడిపోయింది. కాగా ఇప్పుడు శంకర్ కొత్త సినిమా వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది.ఈ స్టార్ డైరెక్టర్ తమిళ నటుడు అజిత్‌కుమార్‌తో సినిమాకు ప్లాన్ చేస్తున్నాడట. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తర్వాత అజిత్ ప్రస్తుతం అధిక్ రవిచంద్రన్‌తో డేర్ డెవిల్ మూవీ చేస్తున్నాడని తెలిసిందే. కోలీవుడ్ సర్కిల్ కథనాల ప్రకారం అజిత్ నటిస్తోన్న డేర్ డెవిల్ చిత్రం పూర్తి కాగానే శంకర్ సినిమాపై ఫోకస్ పెట్టబోతున్నాడని టాక్ నడుస్తోంది. బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్‌తో చాలా కాలంగా కష్టకాలంలో ఉన్నాడు శంకర్.

ఈ స్టార్ డైరెక్టర్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలని ప్లాన్ చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇలాంటి కష్టతర పరిస్థితుల్లో శంకర్‌తో సినిమా చేస్తూ అజిత్ కుమార్ రిస్క్ చేస్తున్నాడేమోనంటూ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. శంకర్ అజిత్ సినిమాతో మళ్లీ ట్రాక్‌లోకి వస్తాడా.. అనేది చూడాలి.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న ది ఒడిస్సీ

## క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లోనే నంబర్ వన్

హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి భారీ స్పందన అందుకుంటున్న ఈ సినిమా.. ఈ వీకెండ్‌లో ఏకంగా రెండు ప్రతిష్ఠాత్మక రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ముఖ్యంగా నోలన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవడం విశేషం. 'ది ఒడిస్సీ' ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా $1.1 బిలియన్ గ్రాస్ వసూళ్లను అందుకుంది. దీంతో ఇప్పటివరకు క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఉన్న 'ది డార్క్ నైట్ రైజెస్' రికార్డును ఈ సినిమా అధిగమించింది.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. చైనా, జపాన్ వంటి కీలక అంతర్జాతీయ మార్కెట్లలో సినిమా పూర్తిస్థాయిలో విడుదల కాకముందే ఈ మైలురాయిని చేరుకుంది. ఈ రెండు మార్కెట్లలో విడుదలైన తర్వాత 'ది ఒడిస్సీ' కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.క్రిస్టోఫర్ నోలన్ సినిమాలకు ఐమ్యాక్స్‌తో ఉన్న



అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'ది ఒడిస్సీ'తో ఆ బంధం మరో స్థాయికి చేరింది. ఈ సినిమా ఐమ్యాక్స్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఐమ్యాక్స్ స్క్రీన్ల ద్వారా ఇప్పటి వరకు $289 మిలియన్లు వసూలు చేసింది. దీంతో జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన విజువల్ వండర్ 'అవతార్' జీవితకాల ఐమ్యాక్స్ కలెక్షన్స్ అయిన $271 మిలియన్లను అధిగమించింది.ఇది నోలన్‌కు మాత్రమే కాకుండా ఐమ్యాక్స్ చరిత్రలోనే ప్రత్యేకమైన విజయంగా మారింది. 'ది ఒడిస్సీ'కి ఇంతటి ప్రత్యేకత రావడానికి మరో ప్రధాన కారణం ఉంది. ఈ సినిమా పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరించిన తొలి చిత్రంగా నిలిచింది. భారీ స్థాయి విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు, ప్రకృతి దృశ్యాలను సాధ్యమైనంత అద్భుతంగా చూపించేందుకు నోలన్ ప్రత్యేకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌ను ఉపయోగించారు.థియేటర్లలో ముఖ్యంగా ఐమ్యాక్స్ 70ఎంఎం స్క్రీన్లపై ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు భారీగా ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో ఐమ్యాక్స్ 70ఎంఎం షోలు హౌస్‌ఫుల్ అవుతున్నట్లు సమాచారం. కొన్ని స్క్రీన్లలో సెప్టెంబర్ వరకు షోలు ముందుగానే బుక్ అయిపోవడం సినిమాకు ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది.ఐమ్యాక్స్ కలెక్షన్లలో అమెరికా దేశీయ మార్కెట్ కీలక పాత్ర పోషించింది. దేశీయ మార్కెట్‌లో ఐమ్యాక్స్ వెర్షన్ ద్వారా $147.3 మిలియన్లు వసూలయ్యాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మరో $141.8 మిలియన్లు రాబట్టింది. అంటే ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్‌ఫార్మాట్‌కు ప్రేక్షకుల నుంచి ఎంతటి స్పందన లభిస్తుందో ఈ గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి.ఇక 'ది ఒడిస్సీ' విజయ యాత్ర ఇంకా కొనసాగనుంది. చైనాలో ఈ సినిమా ఈ శుక్రవారం విడుదల కానుంది. అక్కడ ఏకంగా 800 స్క్రీన్లలో సినిమాను విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# అభిమాని కొడుక్కి రామ్ చరణ్ పేరు విషయం

## తెలిసి ఇంటికి పిలిపించిన చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవికి తన అభిమానులంటే ఎంతటి ప్రేమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అభిమానులనే తన కుటుంబంగా భావించే ఆయన.. అవకాశం వచ్చిన ప్రతిసారీ వారి పట్ల తనకున్న ఆప్యాయతను చాటుకుంటూనే ఉంటారు. తాజాగా 'మెగా 158' షూటింగ్ సెట్స్‌లో జరిగిన ఓ అరుదైన, హృదయాన్ని హత్తుకునే సంఘటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మెగా 158' షూటింగ్ సమయంలో కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్ మెగాస్టార్ చిరంజీవి దృష్టిని ఆకర్షించాడు. ఆయన పనితీరును గమనించిన చిరంజీవి.. నివాస్‌తో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అతడి వ్యక్తిగత విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అప్పుడు నివాస్ తాను రామ్ చరణ్‌కు వీరాభిమానినని చెప్పడంతో పాటు.. చరణ్‌పై ఉన్న అభిమానంతో తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అనే పేరు పెట్టినట్లు చిరంజీవికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించడమే కాకుండా.. తన కుటుంబంపై ఓ సాధారణ టెక్నీషియన్ చూపిస్తున్న అభిమానానికి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా చిరంజీవి నివాస్ కుటుంబాన్ని తన ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ఆహ్వానం ఆ కుటుంబానికి ఊహించని ఆనందాన్ని కలిగించింది. చిరంజీవి ఆహ్వానం మేరకు నివాస్ తన కుటుంబంతో కలిసి ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ వారికి మరో మధురమైన సర్‌ప్రైజ్ ఎదురైంది. మెగాస్టార్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నివాస్ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు.చిన్నారి జస్వంత్ రామ్ చరణ్‌తో చరణ్ ఆప్యాయంగా మాట్లాడారు. నివాస్ కుటుంబ సభ్యులతో చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలు దిగారు. మెగా ఫ్యామిలీతో గడిపిన ఈ అరుదైన క్షణాలు ఆ అభిమాని కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మారాయి.

ఓ సాధారణ టెక్నీ షియన్ కుటుంబానికి చిరంజీవి, రామ్ చరణ్ ఇచ్చిన గౌరవం, చూపించిన ఆత్మీయత ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నటుడు–అభిమాని మధ్య ఉండే బంధం కేవలం తెరపై ప్రేమాభిమానాలకు మాత్రమే పరిమితం కాదని.. ఇలాంటి సంఘటనలు మరోసారి నిరూపిస్తున్నాయని మెగా అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# మిస్టరీ లుక్‌తో అదరగొట్టిన ఫస్ట్ లుక్

## సినిమాపై పెరిగిన క్యూరియాసిటీ

నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె




పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు.హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్య కాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.సాధారణంగా కనిపించే దెయ్యాలు, భయపెట్టే సన్నివేశాలకే పరిమితం కాకుండా.. అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లేలా 'కపాలి' కథ ఉండబోతున్నట్లు ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. కనిపించని శక్తులు, పురాతన గుర్తులు, మిస్టరీ అంశాల చుట్టూ కథ నడుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా పోలీస్ బ్యాక్‌డ్రాప్‌లో సైకలాజికల్ హారర్ ఎలిమెంట్స్‌ను మేళవించడం సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చే అవకాశం ఉంది. స్తోంది. సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.

# కిరణ్ అబ్బవరం కొత్త సినిమా టైటిల్ ఇదే పాన్ ఇండియా మైథలాజికల్ మూవీపై అందరిలో ఆసక్తి

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం



ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బడ్జెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. సన్నాహాలు చేస్తు న్నారు.

# స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ లో టబు పవర్‌ఫుల్ రోల్

## గౌరీ హెగ్డేగా అదరగొట్టిన సీనియర్ హీరోయిన్




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' పై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రకటించినప్పటి నుంచే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కలయికపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో వేగం పెంచుతూ కీలక అప్డేట్స్‌ను విడుదల చేస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతితో పాటు సంయుక్త, దునియా విజయ్, సీనియర్ నటి టబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో టబు కనిపించిన తీరు, ఆమె పాత్రను డిజైన్ చేసిన విధానం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.ఈ చిత్రంలో టబు 'గౌరీ హెగ్డే' అనే పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్‌ను బట్టి చూస్తే ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఎవరి మాటను పెద్దగా పట్టించుకోకుండా, తనకు నచ్చిన నిర్ణయం తీసుకుని దూసుకెళ్లే ఓ స్ట్రాంగ్ ఆఫీసర్ పాత్రలో టబు కనిపిస్తున్నారు. టబు బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్‌కు తగ్గట్టుగా గౌరీ హెగ్డే పాత్రను పూరి జగన్నాథ్ డిజైన్ చేసినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా ఆమె పాత్రలోని ఆత్మవిశ్వాసం, దూకుడు సినిమాకు కీలకంగా నిలవబోతున్నాయనే ఆసక్తి కలుగుతోంది. గ్లింప్స్ మొత్తాన్ని ఇంటెన్స్‌గా చూపించడంతో టబు పాత్ర చుట్టూ కథలో ఏదైనా కీలకమైన మలుపు ఉంటుందా అనే చర్చ మొదలైంది.

**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111